
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 16, ఏప్రిల్ 2025 | 16 పేజీలు

## ఓపెన్ స్కూల్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి




16లో.. కలెక్టర్ పమేలా సత్పతి

## కోరుట్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 30 మంది విద్యార్థులకు అస్వస్థత..



2లో..

**కోరుట్ల ప్రభుత్వ హాస్పిటల్ లో చేరిన 5గురు విద్యార్థులు**

**నిలకడగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి**

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 30 మంది విద్యార్థులు అస్వస్థత గురయ్యారు. వాతావరణం లో వచ్చిన మార్పులతో పిల్లలు డిహైడ్రేషన్ కావడం వల్ల జ్వరంతో బాధపడుతుండగ కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వాతావరణం లో వచ్చిన మార్పులతో పిల్లలు డిహైడ్రేషన్ అవుతుందని దీంతో జ్వరం రావడం వల్ల పిల్లలు అస్వస్థత లోనయ్యారని వారికి సరైన సమయంలో చికిత్స అందించినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తెలిపారు.

## నూతన విద్యావిధానానికి.. శ్రీకారం




2లో..

- పూర్వ ప్రాథమిక తరగతులు
- ప్రతి జిల్లాలో 30 పాఠశాలల ఎంపిక
- అంగన్ వాడి కేంద్రాలున్న పాఠశాలలకు ప్రాధాన్యత
- పాఠశాలలను గుర్తించిన అధికారులు
- వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు

ప్రభాతవార్త, పెద్దపల్లి బ్యూరో : ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టపరిచేందుకు ప్రైవేటు విద్యా రంగానికి దీటుగా తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము నూతన విధానాలకు శ్రీకారం చుట్టింది. ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్య వరకు పలు సంస్కరణలు తీసుకొస్తూ బలోపేతానికి చర్యలు చేపట్టింది. ప్రస్తుతము అంగన్వాడీ కేంద్రాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో నిర్వహిస్తున్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చదువు పూర్తి చేసుకున్న చిన్నారులను ప్రథమ తరగతిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించేందుకు ఒకవైపు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మరోవైపు తల్లిదండ్రులు పేరెంట్స్ కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు. ఎలాగైనా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ క్రమంలో అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులను కూడా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించే పనులకు శ్రీకారం చుట్టారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్యను సైతం మెరువులు దిద్దేందుకు ప్రభుత్వము కంకణం కట్టుకుంది.

## పోలీస్ కస్టడీ నుంచి నిందితుని పరారీ



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: నేరం జరగకుండా ఆపలేని పోలీసులు పట్టుకున్న నిందితుని చేజేతులా వదిలేసిన ఘటన కరీంనగర్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది.కస్టడీలో ఉన్న నిందితున్ని కనీస భద్రత నడుమ ఉంచి కోర్టులో హాజరుపరచాల్సిన పోలీసులు నిర్లక్ష్యం వహించడంతో సదరు దొంగ పరారయ్యాడు. కరీంనగర్ లో ఒక యువతి ఉపాధి కోసం సెల్ ఫోన్ షాపు లో ఉద్యోగం చేస్తుంది.రెండు రోజుల క్రితం కొనుగోలుదారులు ఎక్కువ వుండటంతో విధి నిర్వహణ లో వుండగా షాప్ కు వచ్చిన ఒక యువకుడు ఆ యువతి ఫోన్ తస్కరించి పారిపోయాడు.వెంటనే ఆమె పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్రమత్తమైన పోలీసులు లొకేషన్ ఆధారంగా నిందితున్ని గుర్తించి అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు.

2లో..

## నాలుగు దశబ్దాలుగా పార్టీ కోసం పని చేస్తున్నా..



2లో..

- పది ఏళ్ళు ఒంటరి పోరాటం చేసిన...
- కాంగ్రెస్ పార్టీలో నా స్థానం ఏంటి...
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ టైగర్ అనే పేరు ఉండేది నాకు
- నాకన్నా 4 ఏళ్ళ తర్వాత జనారెడ్డి పార్టీలో చేరారు..
- పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి సిఎల్పి నేతగా భట్టి విక్రమార్క ఎంతో పోరాడారు
- పార్టీ కోసం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన, బీ ఆర్ ఎస్ హయాంలో 10 ఏళ్ళు ఒంటరి పోరాటం చేసిన ఇప్పుడు పార్టీలో నా స్థానం, నా సీనియారిటి ఏంటి అనీ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఇంద్రభవాన్ లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.

# కోరుట్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 30 మంది విద్యార్థులకు అస్వస్థత..

మొదటి పేజీ తరువాయి..



కొంతమంది చిన్నారులు అస్వస్థతకు గురైన దృష్ట్యా కళాశాలలో పనిచేసే స్థానిక ఏ ఎస్ .ఎం. వారిని వెంట బెట్టుకుని అల్లమయగుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించగా వైద్యాధికారి డాక్టర్ శివాని వారిని పరిశీలించి చికిత్స అందించారు. జ్వరంతో బాధపడుతున్న ముగ్గురు పిల్లలను కోరుట్ల ఏరియా హాస్పిటల్ కు రిఫర్ చేయగా అక్కడి వైద్యాధికారులు పరిశీలించి వారిని అడ్మిట్ చేసుకొని చికిత్స అందించారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థుల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం టీ హబులోని ల్యాబ్ కు పంపించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకునే జాగ్రత్తల గురించి వివరించారు. పాఠశాల సెలవులు ముగిశాక విద్యార్థులు ఎండలో తిరుగకుండా పగటి సమయంలో ఆటలు ఆడకుండా ఉదయము, సాయంత్రం సమయాలలో మాత్రమే ఆటలు ఆడుకోవాల్సిందిగా



సూచించారు. తప్పనిసరి పరిస్థితులలో ఎండలో వెళ్లాల్సి వచ్చినప్పుడు తలకు టోపీలు గాని, టవల్స్ గాని చుట్టుకోవాలని తెలిపాడు. వీలైనంత ఎక్కువగా మంచినీటిని తాగాలని సూచించారు. విషయం తెలిసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఐడియా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపల్ అంకం సురేశ్, వైద్యాధికారులు డాక్టర్ సమీన, డాక్టర్ శివాని, హెల్త్ ఎడ్యుకేటర్ తులసి వెంకటరమణ, ఎపిడమాలజిస్ట్ వంశీ, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శ్రీధర్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# నూతన విద్యావిధానానికి.. శ్రీకారం

మొదటి పేజీ తరువాయి..

ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అనేక రకాల చర్యలు తీసుకుంటూ మరో అడుగు ముందుకేసి అంగన్వాడీ కేంద్రాలున్న ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ బడులను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించింది. అంగన్ వాడి కేంద్రాలున్న ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాలను ఎంపిక చేసేందుకు నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన మేరకు విద్యాశాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్చించారు. ఇందుకు సంబంధించి పాఠశాలలను శిశు సంక్షేమ శాఖ అధికారులు గుర్తించారు. గుర్తించిన పాఠశాలల వివరాలను విద్యాశాఖకు అందజేసేందుకు సిద్ధమయ్యారు. మొదటి విడతగా రాష్ట్రంలోని ఒక్కొక్క జిల్లాలో 30 పాఠశాలలను ఎంపిక చేస్తారు. అంగన్వాడి కేంద్రాలు ఉన్న పాఠశాలలను ఎంపిక చేసి ప్రీ ప్రైమరీ తరగతులను నిర్వహిస్తారు. నర్సరీ ఎల్కేజీ యూకేజీ తరగతులను ప్రవేశపెట్టినందుకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలి ఏఏ పాఠశాలలను ఎంపిక చేస్తే బాగుంటుందని విద్యాశాఖ శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్చించారు. అందుకు సంబంధించి పాఠశాలల వివరాలను సేకరించారు. 2025-26 విద్యా సంవత్సరం నుండి పూర్వ ప్రాథమిక తరగతులు (ప్రీ ప్రైమరీ) విధానము అమలు కానుంది.

ప్రస్తుతము అంగన్వాడి కేంద్రాల్లో చదువుకునే చిన్నారులకు టీచర్లు విద్య నేర్పిస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్హతపై వారిని టీచర్లు గా నియమించారు. స్థానికులకు అవకాశం కల్పించారు. అంగన్వాడి కేంద్రాల్లో చదువుకున్న చిన్నారులు ఒకటవ తరగతి వయసుకు వచ్చేసరికి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వము ఆలోచన చేసి అంగన్వాడి కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కానున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించనున్నందున విద్యా వాలంటీర్లను కూడా నియమించేందుకు ప్రభుత్వము కసరత్తు చేస్తుంది. విద్యా వాలంటీర్లు ఇంటర్ పూర్తి చేయడంతో పాటు డిఈడి, టెట్ కూడా ఉత్తీర్ణై ఉంటారు. అర్హతలు ఉన్నవారు కావడంతో మంచి విద్యాబోధన చేస్తారు. అంతేకాకుండా విద్యాశాఖ నుండి కిట్లు కూడా ఇచ్చేందుకు విద్యాశాఖ నిర్ణయించింది. విద్యార్థులకు సదరు కిట్టులో బొమ్మలు పుస్తకాలు టైప్ బూట్లు తదితర వస్తువులు ఉంటాయి. ఉపాధ్యాయులకు ట్యాబ్స్ కూడా ఇవ్వనున్నారు. అంతేకాకుండా ఆట వస్తువులను కూడా అందుబాటులో ఉంచనున్నారు. విద్యార్థులు అన్ని రకాలుగా ఆకర్షితులు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎటు తిరిగి అంగన్వాడి కేంద్రాల్లో చదువు పూర్తి చేసుకున్న చిన్నారులు పూర్వ ప్రాథమిక తరగతుల్లో చేర్చేందుకే ప్రీ ప్రైమరీ విధానానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే బడిబాట, ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేస్తున్నారు. ఈ మేరకు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. అంగన్వాడి కేంద్రాలకు కూడా సొంత భవనాలను నిర్మిస్తున్నారు. సౌకర్యాలను కల్పిస్తున్నారు. దీంతో చిన్నారులంతా అంగన్వాడీల్లో చేరి పౌష్టికాహారాన్ని భుజించి చదువుకుంటున్నారు. ఈ కేంద్రాల నిర్వహణకు టీచర్లతో పాటు ఆయాలను కూడా నియమించారు. మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఇక వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభిస్తే అటు అంగన్వాడి కేంద్రాల్లో ఇటు ప్రాథమిక బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగి ప్రభుత్వ లక్ష్యము అమలవుతుంది.

# నాలుగు దశబ్దాలుగా పార్టీ కోసం పని చేస్తున్నా...

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో, నా సీనియారిటికీ స్థానం ఏమిటనే భావన నాలో ఉందన్నారు. ఒక దశలో జీవన్ రెడ్డి బావోధ్వగానికి లోనయ్యారు. కాంగ్రెస్ అంటే జీవన్ రెడ్డి, జీవన్ రెడ్డి అంటే కాంగ్రెస్ అనీ అంటారని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్నా, దశాబ్దకాలం పోరాటం చేశానని చెప్పుకొచ్చారు. ఏమాత్రం తొనకకుండా, కాంప్రమైజ్ కాకుండా 10 ఏళ్ళు ఒంటరి పోరాటం చేశానని జీవన్ రెడ్డి పేర్కొన్నారు పీసీసీ అధ్యక్షుడు హోదాలో రేవంత్ రెడ్డి, సీఎల్పి నేతగా భట్టి విక్రమార్క ఎంత పోరాడరో శాసన మండలిలో ఏకైక సభ్యుడిగా నేను అంతే పోరాటం చేశానని నేనేమి తక్కువ కాదని తేల్చి చెప్పారు. 2014 లోబీ ఆర్ ఎస్ ప్రభంజనంలో తట్టుకుని జగిత్యాల నుంచి ఎమ్మెల్యే గా గెలువడమే కాకుండా ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ఉమ్మడి 3 జిల్లాలో ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పని చేసి పార్టీ పటిష్టతకు పాటుపడ్డనని జీవన్ రెడ్డి అన్నారు. 2019 లో మార్చి నుండి 6 ఏళ్ళు శాసన మండలిలో ఏకైక కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేశానని జీవన్ రెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో నాకన్న సీనియర్ ఎవరూ లేరని, ఇప్పుడు ఉన్న వారిలో వి.హ్నన్మత రావు ఒక్కరే నాకన్న సీనియర్ అనీ పేర్కొన్నారు. జానారెడ్డి కూడా నా తర్వాత 4 సంవత్సరాలకు కాంగ్రెస్ పార్టీలో చేరారనీ చెప్పారు. పార్టీకి ఎప్పుడు నేను వ్యతిరేకంగా మాట్లాడలేదనీ, పార్టీ బలోపేతం కోసమే పనిచేస్తున్నానని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతోందని విలేకరుల ప్రశ్నకు 40 ఏళ్లుగా పార్టీకోసం పని చేస్తున్న నా స్థానం ఎంటిదని అడుగుతున్న అంతే కానీ నేనెందుకు పార్టీ మారుతానని ఎదురు ప్రశ్న వేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్,కొత్త మోహన్, గాజుల రాజేందర్,మసర్తి రమేష్,ధర రమేష్,బీరం రాజేష్,రజినీకాంత్, మహిపాల్, పిప్పరి అనిత, వల్లెపు మొగిలి, గంగాధర్ పాల్గొన్నారు.



# పోలీస్ కస్టడీ నుంచి నిందితుని పరారీ

మొదటి పేజీ తరువాయి..

అయితే పట్టుబడిన యువకున్ని కస్టడీ లో ఉంచిన పోలీసులు కనీస భద్రత కల్పించలేదు. స్టేషన్ కు వచ్చిపోయే వారితో కోలాహలంగా ఉన్న సమయాన్ని అవకాశంగా తీసుకున్న యువకుడు మెల్లగా జారుకున్నాడు. ఆలస్యంగా గుర్తించిన పోలీసులు లొకేషన్ ఆధారంగా మళ్లీ పట్టుకునే ప్రయత్నం చేయగా యువకుడు దొంగిలించిన ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. దొంగను పట్టుకున్న పోలీసులు కనీసం ఫోన్ రికవరీ చేయకపోగా, లొకేషన్ ఆధారంగా పట్టుకున్నారని తెలిసి నిందితుడు పారిపోగానే స్విచ్ ఆఫ్ చేయడంతో విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్తపడ్డారు. యువతి ఫిర్యాదు లేకపోవడంతో అసలు విషయం బయటకు రాదన్న ధీమాతో ఉన్నా పోలీసులకు విషయం బయటకు రావడంతో ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.. ఆ స్టేషన్ అధికారికి ఫోన్ చేయగా, అసలు ఎటువంటి నేరంలో నిందితులను పట్టుకోలేదని తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే జిల్లా కేంద్రం నడిబొడ్డున ఉన్న పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిరక్ష్యం పోలీస్ శాఖ ప్రతిష్ఠను ప్రశ్నిస్తుంది.

# నూతన రెవెన్యూ చట్టం భూ భారతి పై ప్రజలకు అవగాహన సదస్సులు

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు, ములుగు జిల్లాలోనిరెవిన్యూ గ్రామాల్లో 17వ తేదీ నుంచి రెవిన్యూ అధికార బృందాలు సందర్శించి ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చిన అనంతరం పైలెట్ ప్రాజెక్టుగా మొట్టమొదటిసారిగా ములుగు జిల్లాలో ని వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసిందని అన్నారు. ఈ మండలంలో భూనిర్వాసితులు వారి సమస్యలను తీర్చుటకు రెవెన్యూ సిబ్బందికి ప్రతి ఒక్కరు భూములకు సంబంధించిన దస్తావేజులు అన్ని డాక్యుమెంట్లు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు. 17వ తేదీ నుంచి రెవిన్యూ బృందాలు ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులపై రెవిన్యూ సదస్సులను నిర్వహించి భూ భారతి చట్టం ప్రకారం అమలు చేయడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీఎం రేవంత్‌ను కలసిన ఇల్లందు ఎమ్మెల్యే

బయ్యారం,ఏప్రిల్15,ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బయ్యారం నేతలతో కలిశారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల అభివృద్ధి, స్థానిక సమస్యలు, సామాజిక న్యాయం తదితర అంశాలపై చర్చించనట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల బలోపేతం కోసం అధికంగా నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రిని కలసిన వారిలో ఎమ్మెల్యే వెంట బయ్యారం సింగిల్‌విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్‌లు ఉన్నారు.

# ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లద్దాలు అందించిన ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బందికి మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే చలువ కళ్లద్దాలు అందించారు. ఎండ తీవ్రతను ఎక్కువగా ఉండటంతో సిబ్బందికి కంటికి చల్లధనన్నీ ఇచ్చే కంటి అద్దాలను ఎస్పీ ప్రత్యేక చొరవతో తెప్పించి, సిబ్బందికి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అతినీల లోహిత కిరణాల వలన జబ్బులు వచ్చి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉన్నందున, కంటి అద్దాలను సిబ్బంది అందజేశామని, సిబ్బంది తప్పకదరించి, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చలువ కళ్ళద్దాల వలన దుమ్ము, ధూళితో కంటికి ఎలాంటి ప్రమాదం కలుగదని అన్నారు. అలాగే సిబ్బంది ఎప్పటికప్పుడు తగినంత మంచినీరును తాగాలని, ట్రాఫిక్ సిబ్బంది, అధికారులు, ప్రజలతో మర్యాదతో వ్యవహరించాలని, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, సిబ్బందికి ఎలాంటి అవసరాలు అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో భూపాలపల్లి, డిఎస్పీ ఎ.సంపత్ రావు, భూపాలపల్లి సిఐ డి.నరేష్ కుమార్, ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మర్డర్ కేసులో నలుగురు నిందితుల ఆరెస్ట్

**-ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి ప్రెస్ మీట్**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:





వేములవాడ పట్టణానికి చెందిన మృతుడు చెట్టిపెల్లి పరుశురాములు మరియు నిందుతులైన బైరెడ్డి వినయ్, ఈర్ల సాయి, వస్తాద్ అఖిల్, నేదురి రాజేశ్ మరియు అడ్డగట్ల మనోజ్ కుమార్ అనువారు గతంలో కలిసి తిరిగేవారని వీరందరి పైన గంజాయి కేసులు, హత్య కేసులు మరియు వివిధ కేసులు వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు కాగా చాలాసార్లు జైలుకు కూడా వెళ్లి వచ్చినారు. గత కొంతకాలంగా మృతుడైన పరుశురాములు మిగతా ఐదుగురితో ఉండకుండా తన పని తాను చేసుకుంటూ ఇంటి వద్ద ఉంటూ ఉండగా, కొద్ది రోజుల క్రితం ఐదుగురు నిందితుల పైన వివిధ పోలీస్ స్టేషన్ల లో గంజాయి కేసులు నమోదు కాగా, అట్టి గంజాయి కేసులు కావడానికి మృతుడైన పరుశురాములే కారణమని పోలీసులకు సమాచారం ఇస్తున్నాడు. అన్న అనుమానంతో ఎలాగైనా పరశురాములను చంపితేనే మాపై గంజాయి కేసులు కావని, సులువుగా గంజాయి వ్యాపారం చేయవచ్చునని, పోలీసులకు దొరకమని, తద్వారా వచ్చిన డబ్బులతో జల్సాలు చేయవచ్చునని అయిదుగురు నిందితులు భావించి ఏప్రిల్ 13న ముందుగా వేసుకున్న పథకం ప్రకారం మృతుడు పరుశరాములు వేములవాడ రెండో బైపాస్ రోడ్డున గల మహా లింగేశ్వర ఫంక్షన్ హాల్ పక్కనగల స్టోర్ రూమ్ బిల్డింగ్ పైన ఒంటరిగా ఉండడం చూసి ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో తమ వెంట తెచ్చుకున్న గొడ్డల్లు, కత్తితో ముగ్గురు నిందితులు బైరెడ్డి వినయ్, ఈర్ల సాయి, వస్తాద్ అఖిల్ లు మృతున్ని విచక్షణారహితంగా దాడి చేసి చంపారు. మరో నిందితుడు రాజేష్ బయట ఎవరు రాకుండా గేటు వేసాడు మరో నిందితుడు అడ్డగట్ల మనోజ్ కుమార్ వీరందరూ జైలుకు వెళ్తే బెయిల్ తీసుకురావడానికి తాను బయట ఉంటానని చెప్పి వీరందరినీ హత్య చేయడానికి పంపించాడని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి ఈ రోజు ఉదయం 10.00 గంటలకు అయ్యోరు పల్లిగ్రామ శివారులో పట్టుకొని పంచనామా నిర్వహించి నిందితుల నుండి పర్షరాములును చంపడానికి వాడిన రెండు గొడ్డళ్లను, ఒక కత్తిని, 2 బైక్ లను మరియు 2 సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనపరచుకున్నారు. పరారీలో ఉన్న మిగతా నిందితుడు మనోజ్ కుమార్ కోసం గాలిస్తున్నామని వేములవాడ ఎ ఎస్ పి శేషాద్రిని రెడ్డి తెలిపారు..

# కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ సర్కారు

**మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె**

**పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల జిల్లా సదస్సు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కదారి సునీల్, ఐఎన్టియుసి భూమల్ల చందర్, ఐఎఫ్టియు నాయకులు కె.విశ్వనాథ్, సిహెచ్. శంకర్, టియుసిఐ నాయకులు వైకుంఠం అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అన్ని కార్మిక సంఘాల జిల్లా సదస్సు మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్స రాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని కేంద్రంపై మండిపడ్డారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్ళుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన, పోరాటాలతో లేబర్ కోడ్ల అమలు 5 ఏళ్లు ఆలస్యమైనా, ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తోందని కేంద్రంపై దుమ్మెత్తి పోశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి నెట్టి భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షి ంచుకో నేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయిం చాయని తెలిపారు. ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా సంపూర్ణ మద్దతును ప్రకటించిం దన్నారు. సమ్మె రోజున గ్రామీణ బందుకు పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మే 20న జరిగే సమ్మెకు సమాయత్తం కావాలని, సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు, ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపల్లి రవీందర్, ఎఐటియుసి నాయకులు పూసాల రమేష్, ఐఎన్టియుసి నాయకులు జె.సమ్మిరెడ్డి, ఐఎఫ్టియు నాయకులు భీమయ్య, అశోక్, నరేష్, టియుసిఐ ఆనంద్ పాల్గొన్నారు.

# భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి

**మృతుడు ప్రభుత్వ కార్యాలయ ఉద్యోగి**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో రాత్రి వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి కార్యాలయ భవనంపై నుంచి ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు..పోలీసులు కథనం మేరకు కట్టరాంపూర్ కు చెందిన గడప రవీందర్ ప్రభుత్వ పాఠశాల అటెండర్ గా 28 ఏళ్లుగా పని చేస్తున్నాడు.డిప్యూటేషన్పై డిఈఓ కార్యాలయంలో నైట్ వాచ్మెన్గా పనిచేస్తున్నాడు.మంగళవారం 4 గంటల సమయంలో ఆఫీసుకు వచ్చిన రవీందర్ కొంతసేపటికి భవనంపై నుండి కిందకు పడి మృతిచెందాడు. కార్యాలయ సిబ్బంది అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు.అక్కడికి చేరుకున్న పోలీసులు కుటుంబసభ్యులకు సమాచారం అందించి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కార్యాలభవనంపైన ఆరేసిన బట్టలు తీసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు జారి పడ్డాడని మృతుని భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి అక్కడే బట్టలు పిండుకొని అరేసుకోవడం,వాటిని తీసుకెళ్లేందుకు వెళ్లి కిందపడి మృతి చెందడం అనుమానాలకు తావిస్తుంది..స్థానికంగా ఉండే రవీందర్ ప్రభుత్వ కార్యాలయంలో బట్టలు పిండుకోవడం వాటిని తెచ్చేందుకు వెళ్ళడం,ఘటన జరిగిన ప్రదేశం ప్రభుత్వ కార్యాలయం అయిన అధికారులు ఫిర్యాదు చేయకుండా, కుటుంబసభ్యులతో ఫిర్యాదు చేయించడం అనుమానాలకు బలం చేకూరుస్తుంది.అటెండర్ మృతి ఎక్కడ తమ మెడకు చుట్టుకుంటుందోనని కార్యాలయ ఉద్యోగులు ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా చిత్రీకరించినట్లు సమాచారం.

## వడ్ల లోడు ట్రాక్టర్ బోల్తా.. తప్పిన ప్రమాదం

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని అన్నారం గ్రామంలో మానకొండూర్ జమ్మికుంట ప్రధాన రహదారి పై వడ్ల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో పెను ప్రమాదం తప్పిందని మంగళవారం స్థానికులు తెలిపారు. మండల పరిధిలోని పోచంపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ వడ్ల లోడుతో మానకొండూరు వైపుగా వెళ్తుండగా అన్నారం గ్రామ రోడ్డం వద్ద రహదారి అంతా గుంతలుగా ఉండడంతో ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడిందని తెలిపారు. ట్రాక్టర్ బోల్తా పడిన సమయంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు.




## అసత్య ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

ప్రభుత్వ పంపిణీ చేసే సన్న బియ్యంపై అసత్య ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు గోదావరిఖని వన్టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిలక్ నగర్కు చెందిన ఓ వ్యక్తి రేషన్ షాపులో సన్నబియ్యం అని చెప్పి ప్లాస్టిక్ బియ్యాన్ని ఇస్తున్నారని రేషన్ షాప్లో జర పైలం అని సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తూ వీడియోలు పంపాడని, ఈ ప్రచారం ప్రభుత్వ ప్రతిష్ట దిగజార్చే ఉద్దేశంతో తప్పుడు వీడియో చిత్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీని వల్ల రేషన్ బియ్యం తీసుకునే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, ఈ అసత్య ప్రచారం వలన ప్రజాశాంతికి భంగం కలిగి గొడవలు జరిగే ప్రమాదం ఉందని సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## విద్యుత్ షాక్ తో లేగ దూడ మృతి

గొల్లపల్లి ప్రభాతవార్త :



విద్యుత్ షాక్తో లేగ దూడ మృతిచెందిన సంఘటన గొల్లపల్లి మండలం లోని అగ్గిమల్ల లో మంగళవారం చోటు చేసుకుంది.సట్ట ఎల్లయ్య కు చెందిన లేగ దూడను మంగళవారం సాయంత్రం పొలం వద్ద నుండి తీసుకుని ఇంటికి వస్తుండగా అకస్మాత్తుగా వెళ్ళి ట్రాన్స్ ఫార్మర్ కు తగలటంతో విద్యుత్ షాక్ తగిలి దూడ అక్కడికక్కడే మృతి చెందినది.గేదే విలువ సుమారు 30,000 లు వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.దూడ చనిపోవటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి

**మరొకరికి తీవ్ర గాయాలు**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మెట్ పల్లి పట్టణానికి చెందిన జక్కం భూమేష్ ఇసుక ట్రాక్టర్ బోల్తాపడి మృతి చెందినట్లు ఎస్ ఐ అనిల్ తెలిపారు.వివరాల్లోకి వెళితే.. భూమేష్ తో పాటు అతని వద్ద పనిచేసే చింతల సాయిలు ఇద్దరు సోమవారం రాత్రి ఇసుక ఉన్న ట్రాక్టర్ను మెంట్ పల్లి నుంచి ఇబ్రహీంపట్నం తీసుకొని వస్తున్న క్రమంలో ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి జక్కం భూమేష్ అక్కడికక్కడే మృతిచెందగా సాయిలు తీవ్ర గాయాలతో బయటపడినట్లు ఎస్సై అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మెట్పల్లి పట్టణానికి చెందిన ఇరువురు ఇసుక ట్రాక్టర్ లోడ్ చేసుకొని మెట్పల్లి నుండి ఇబ్రహీంపట్నంలో దింపడానికి రేగుంట కెనాల్ నుండి వస్తుండగా ప్రమాదం జరిగి భూమేష్ మృతి చెందగా సాయిలు కుడి కాలికి తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే సాయిల్ ని చికిత్స నిమిత్తం మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుక వెళ్లారు. మృతుడి భార్య జక్కం మాధురి ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎండ ప్రభావంతో సైకిల్ పై అదుపుతప్పి వ్యక్తి మృతి

ప్రభాతవార్త, పెగడపల్లి:



ఎండ తీవ్రతతో పెగడపల్లి గ్రామానికి చెందిన వడ్లూరి మల్లయ్య ( 59) అనే వ్యక్తి ఇంటి వద్ద నుండి తన యొక్క సైకిల్ పై బయలుదేరి చెరువు కట్ట వైపు వెళుతున్న క్రమంలో ఎండ ప్రభావానికి స్పృహ తప్పి, సైకిల్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఆపి ఉన్న ట్రాక్టర్ డబ్బాకి సైకిల్ తాకి వెనుకకు పడడంతో తల వెనుక భాగంలో క్రింద రాయి తగిలి తలకు గాయాలు కావడంతో గమనించిన గ్రామస్తులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించే క్రమంలో ఆంబులెన్స్ సిబ్బంది కి ఫోన్ చేయగా అంబులెన్స్ సిబ్బంది వచ్చి పరిశీలించగా వడ్లూరి మల్లయ్య మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని కుమారుడు మధుకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిహెచ్ రవి కిరణ్ తెలిపారు.

## మురికి కాల్వ ను శుభ్రం చేసిన అధికారులు

భీమారం, ప్రభాతవార్త:



వార్తా పత్రికలో ఖ మురికి నీటిలోనే ప్రయాణం ఖ అన్న వార్త కు స్పందించిన ఎంపీడీఓ నీరజ భీమారం కార్యదర్శి కి తక్షణమే ఆ మురికి కాలువను శుభ్రపరచాలని ఆదేశించారు. ఆమె ఆదేశాల మేరకు జేసీబీ తో మంగళవారం రోజున మురికి కాలువను శుభ్రపరి చారు వార్త పత్రికలో సమస్యను ప్రచురించినందుకు వార్త పత్రికకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## పౌష్టికాహారంతోనే పరిపూర్ణ ఆరోగ్యం

ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ



**కోరుట్ల, ప్రభాతవార్త** పౌష్టికాహారంతోనే పిల్లలు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ అన్నారు. పోషణ పక్వాడ్, పోషణ పక్షంలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణం లోని మ్యాదరి వాడ అంగన్ వాడి కేంద్రంలో గర్భిణీ, బాలింతలకు పరిసరాల పరిశుభ్రత, రక్తహీనత గురించి ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు పోషక విలువలతో కలిగిన ఆహారం అందించాలని అన్నారు. పిల్లల ఎత్తు, బరువు, జబ్బ చుట్టు కొలత తీసుకోవాలని సూచించారు. గర్భవతుల సంరక్షణ గురించి పరిపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఏ. భారతి, అంగన్ వాడి టీచర్ ఎస్. లక్ష్మీ మ్రప్రసన్న, ఏఎన్ఎం శిరీష, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి.



**కథలాపూర్ (ప్రభాతవార్త ).** కథలాపూర్ మండలంలోని బొమ్మెన, గంభీర్ పూర్ , తండ్రియల్ , తుర్తి, గ్రామాలలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కథలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి ప్రారంభించారు, మండలంలోని పలు గ్రామాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారాయణరెడ్డి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారుల వద్ద అమ్ముకొని మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ధాన్యం అమ్మకానికి ఉపయోగించుకొవాలని ఆయన సూచించారు, ఆయన వెంట కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్,గంబీర్ పూర్ శితిదిళీ చైర్మన్ దాసరి గంగాధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వాకిటి రాజారెడ్డి, కారపు గంగాధర్, అల్లం కొండ విజయ్, జవాజి చౌదరి, పిడుగు తిరుపతిరెడ్డి మాటకం భూమయ్య జప మధు రాజెందర్ నరేష్ రైతులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ఎమ్మెల్యే సంజయ్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఆరుగాలం శ్రమపడి పండించిన పంటను దళాలకు అమ్మి మోసపోవద్దని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మంగళవారం ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలన్నారు.. దళారులను విక్రయించి మోసాలకు గురికావద్దని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆయనతోపాటు వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, నేమూరి సత్యనారాయణ, జాజాల జగన్ రావు, వూటూరి ప్రదీప్, కంఠం రమేష్, బద్దం గోపి, దశరథ్ రెడ్డి, పుప్పాల నర్సయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ, మండలానికి సంబంధించిన 11,913,804/ ఒక కోటి పంతొమ్మిది లక్షల పదమూడు వేళ ఎనిమిది వందల నాలుగు రూపాయల విలువగల 119 కళ్యాణ లక్ష్మి మ్మ, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పోషకాహారంపై అవగాహన

చండూరు రూరల్,15ఏప్రిల్,ప్రభాతవార్త:

చండూరు మండలంలోగల బోడంగిపర్తి,తాస్కానిగూడెంలలో అంగన్వాడీ కేంద్రాలలో చిన్నపిల్లలు,గర్భిణీ స్త్రీలు,రక్తహీనత,వెయ్యిరోజుల ప్రాముఖ్యత గురించి మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ వివరించారు. పోషణ్ పక్షం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోలిక్ యాసిడ్,ఐరన్ మాత్రలు వాడాలని, నెలకు ఒకసారి ఆరోగ్య తనిఖీలు,వ్యాక్సినేషన్,పోషణ ,ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు .ప్రసవానికి ముందు తరువాత తీసుకోవాల్సి జాగ్రత్తలు, బాలింతలకోసం ఆహారంలో ఐరన్ ,ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలని, శిశువుకు తల్లిపాలు ఇవ్వడంగురించి అవగాహన కల్పించారు. శిశు సంరక్షణ పద్దతులు వివరించి,మానసిక విశ్రాంతి తీసుకోవాలన్నారు. రక్తహీనత ఉన్న మహిళలు ఐరన్ ఎక్కువగా ఉండే పాలక్ కందా,జొన్న, గోదుమ ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.రెగ్యులర్గా హెల్త్ చెకప్ చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు షబానా,వనజాత,శోభ, ఏఎన్ఎంలు శ్రీలత,గ్రామపంచాయతీ కార్యదర్శులు వెంకటేశం,వివోఏలు సులోచన,వివో అధ్యక్షురాలు పుష్పలత,విబికె లింగయ్య,ఆశావర్కర్లు అలివేలు,గర్భిణీ స్త్రీలు,తల్లులు,చిన్నపిల్లలు, ఆయా గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.




## రజతోత్సవ సభకు రావాల్సిందిగా కోరుట్ల బీడీ కార్మికులను ఆహ్వానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఈ నెల 27న జరగబోయే రజతోత్సవ సభకు రావాల్సిందిగా కోరుట్ల బీడీ కార్మికులను కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ బీడీ కార్మికుల కష్టాన్ని గుర్తించి దేశంలోనే బీడీ కార్మికులకు జీవన భృతి ఇచ్చిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అని వారికి గుర్తు చేశారూ. మొదట బీడీ మహిళలకు 1000 పెన్షన్ ఇచ్చుకున్నామని, తరువాత 2వేలు, తిరిగి కేసీఆర్ ప్రభుత్వం వస్తే 4వేలు ఐతుండే... కానీ దురదృష్టవశాత్తు కొందరి తప్పుడు ప్రచారాలతో కేసీఆర్ ప్రభుత్వం పోయిందన్నారు. మిగిలిన బీడీ కార్మికులకు కూడా పెన్షన్ అందించాలని మొన్ననే అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరానని మహిళలకు వివరించామని, ఒకవేల వారు ఇవ్వనున్న మల్ల వచ్చేది మనమే మల్లి అందరిని ఆదుకునేది కేసీఆర్ అని మహిళకు తెలిపారు. అలాగే కోరుట్ల పట్టణంలో పలు కుల సంఘ సభ్యులను కలిసి కేసిఆర్ గారి రజతోత్సవ హాజరై విజయవంతం చేయాలని కోరారు..మహిళలందరూ కేసీఆర్ గారిని ఆశీర్వదించడానికి ప్రతి ఒక్కరు ఈ నెల 27వ తేదీన జరగబోయే వరంగల్ సభకు రావాల్సిందిగా విన్నపించారు... ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీమతి బి. ఎస్ లత అదనపు కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ తి. మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని హోటళ్లు, రెస్టా రెంట్లు, చికెన్ సెంటర్లు, ఆర్డర్ మెస్లలో పరిశుభ్రత, నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు తనిఖీ చేపట్టారు. తాజా ఆహారాన్ని మాత్రమే విని యోగదారులకు అందించాలని సూచించారు. నిలువ ఉంచిన ఆహారం మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్ మరియు షాప్ లకి అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 12వేలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, జగదీష్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

**అధికారుల అప్రమత్తంగా ఉండాలి - అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుజిల్లా కలెక్టర్ శవల్ సత్యప్రసాద్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో "సమ్మర్ యాక్షన్ ప్లాన్ 2025" మరియు "ఇందిరమ్మ ఇల్లు పథకం" అమలుపై సమీక్షి ంచారుజగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, మండలాల వారిగా మరియు గ్రామాల వారిగా చివరి ఇంటి వరకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, మండలాల వారీగా వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. జగిత్యాల జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో ఇందిరమ్మ ఇండ్లు సొంత స్థలంలో దరఖాస్తులు చేసుకున్నావారికి మండల స్పెషల్ ఆఫీసర్లుగా కమిటీ ఏర్పాటులు చేసుకోవాలని పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తిచేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించా లని కలెక్టర్ సూచించారు నిధుల విడుదల, పనుల పురోగతి తదితర అంశాలపై కూడా అధికారులతో సమీక్ష జరిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, ఆర్డిఒ లు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్ మరియు జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ మిషన్ భగీరథ ఈ ఈ ఎంట్రా రమేష్ డి ఈ లు ఏఈలు మరియు హౌసింగ్ డి ప్రసాద్ . హౌసింగ్ . డీలు ఏ ఈ లు మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు పాల్గొన్నారు

---

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలు నర్సింగాపూర్ వెల్దుర్తి లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను మంగళవారం రోజున ప్రారంభించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి యం .రఘువరన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని తద్వారా కనీస మద్దతు ధర పొందాలని అన్నారు జిల్లా లో 133 ఐకేపీ కేంద్రాలు ప్రస్తుతం ఏర్పాటు చేయడం జరిగిందని కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని గన్ని సంచులు కూడా కేంద్రాలకు పంపియడం జరుగుతుందని రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అలాగే వారికి సంబందించి ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులు కేంద్రం లో ఇచ్చి భూమి వివరాలు సరి చూసుకోవాలని అలాగే ట్యాబు లో సీరియల్ టోకెన్ నమోదు చేసుకోవాలని అన్నారు ఎండాకాలం కాబట్టి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వంజరిపల్లి జాబితాపూర్ ధర్మారం గ్రామాల్లో స్థానిక అధికారులచే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది.రూరల్ మండల యం.పి.డి.ఓ. రమాదేవి,మండల ఎపియం వి. గంగాధర్, సి.సి. మరియా ప్రజాప్రతినిధులు



మహేష్ మల్లారెడ్డి శేఖర్ రెడ్డి మల్లేశం. గౌడ్ నరేష్ ప్రవీణ్ గౌడ్ ప్రకాష్, మమత గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు దివ్య జామున వి. ఓ. ఏ లు లక్ష్మి మ జల పలువురు రైతులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

---

## జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిని కలిసిన జిల్లా ఐకేపీ సెర్ప్ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఐకేపీ సెర్ప్ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం రోజున జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ ని ఎపిడి చరణ్ దాస్ లను మర్యాద పూర్వకంగా వారి కార్యాలయంలో కలవడం జరిగింది ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతు జిల్లా లో ఐకేపీ సెర్ప్ కార్యక్రమాలు మహిళా శక్తి కార్యక్రమాల్లో ప్రగతి పథంలో అమలు చేయిస్తూ మహిళ సంఘాల అభివృద్ధికి పాటు పడటం జరుగుతుందని ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా అదే స్ఫూర్తి తో విజయవంతం చేస్తామని ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మండల గ్రామ సిబ్బంది తో కలిసి ఇబ్బందులు లేకుండా పూర్తి చేస్తామని అన్నారుయూనియన్ అధ్యక్షులు కోల చక్రవర్తి ఉపాధ్యక్షులు ఆనం శంకర్ ప్రధాన కార్యదర్శి పోతు నరహరి సహాయ కార్యదర్శి దొంతుల నమత కోశాధికారి యావమనేని రమాదేవి గౌరవ అధ్యక్షులు వోదెల గంగాధర్ సలహాదారులు జి. సి. రాజయ్య ఆర్. చంద్రకళ ఆయా మండలాల ఏపియం లు తదితరులు పాల్గొన్నారు

---

## గుజరాత్ నేషనల్ లా యూనివర్శిటీ సర్టిఫికేట్‌ను అందుకున్న డాక్టర్ అట్ల శ్రీనివాస్

**రిప్రొడక్టివ్ జస్టిస్ ఇన్ ఇండియా కోర్సు విజయవంతంగా పూర్తి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గుజరాత్ నేషనల్ లా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ (డా.) సంజీవి శాంతకుమార్, యూని వర్సిటీ రిజిస్ట్రార్ డా. నితిన్ మాలిక్, సెంటర్ ఫర్ విమెన్ అండ్ చైల్డ్ రైట్స్ హెడ్ డా. ఆశా వర్మ ఈ కోర్సులో 70శాతం పైగా మార్కులు సాధించిన డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి కి మంగళవారం సర్టిఫికేట్‌ను అందజేశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చే గుర్తింపు కలిగిన గుజరాత్ నేషనల్ లా యూనివర్శిటీ సెంటర్ ఫర్ విమెన్ అండ్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సర్టిఫికేట్ కోర్సు రిప్రొడక్టివ్ జస్టిస్ ఇన్ ఇండియా ను ప్రముఖ మానసిక నిపుణుడు డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి విజయ వంతంగా పూర్తిచేశారు. ఈ సందర్భంగా డా. అట్ల మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సారిగా ఈ తరహా కోర్సును ప్రవేశ పెట్టడం నూతన సంస్కరణలకు నాంది. ఈ కోర్సులో 2020 మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ సవరణ బిల్లులో ఉన్న లోపాలు, సురక్షి త అబార్షన్ సేవల అందుబాటు పై న్యాయపరమైన, వైద్యపరమైన అంశాలు, మహిళా ఉద్యమాల ప్రాధాన్యత, నైతికత మరియు సమాజ వైఖరిల మధ్య ఉన్న సవాళ్లు అనే అంశాలు భవిష్యత్ లో చట్టాలు, వైద్య పరమైన విధానపర నిర్ణ యాలు, మహిళల పునరుత్పత్తి హక్కులు, సమాజంలో మైనారి టీల హక్కులు, ట్రాన్స్‌జెండర్ మరియు వికలాంగుల పునరుత్పత్తి హక్కులపై చట్టాలు, సరోగసి, మరియు బయోఎథిక్స్ వంటి అంశాలు నన్నెంతోగానో ఆలోచింపజేశాయి అని పేర్కొన్నారు.

---

## కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకుడు ముదుగంటి రవీందర్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త తాళ్ళ శ్రీనివాస్ పెద్దనాన్న కొడుకు తాళ్ళ తిరుపతి ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబం సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్‌రెడ్డి వారి వెంట బిజెపి సీనియర్ నాయకులు లింగంపేట శ్రీనివాస్ చీటీ చంద్ర శేఖర్ రావు తాళ్ళ అంజన్న పరశురాం బాపు రాజన్న గంగయ్య తదితరులు ఉన్నారు



---

**జగిత్యాల వార్త**

## బిఆర్ఎస్ రాజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్**

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండల చెర్లకొండాపూర్ బి.ఆర్.యస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికీ ముఖ్య అతిథిలుగా పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ మరియు మండల పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి గారు పాల్గొని ఈ నెల 27న వరంగల్ లో కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సమన్వయ కమిటీ సభ్యులు దువ్వాక సురేష్ , భూపతి హరిష్ , శ్రీధర్, లక్ష్మీ మ నారాయణ, శివకుమార్ , నరేష్, శంకర్, నాగరాజు, ధన్ రాజ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ వారధి సంఘం ఆధ్వర్యంలో పలు కుటుంబాలకు ఆర్థిక సాయం

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండలం లోని రామాజీపేట్ గ్రామానికి చెందిన పలువురి కుటుంబాలకు దుబాయ్ వారధి సంఘం అండగా నిలిచింది.గ్రామానికి చెందిన పలువురు యువకులు ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశంకి వెళ్లి కన్న ఊరికి సాయం చేయాలనే తపనతో సంఘంగా ఏర్పడి పలువురి కుటుంబాలకు,గ్రామానికి తమ వంతు సహకారం అందిస్తున్నారు.కాగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామానికి చెందిన మైస ప్రశాంత్,మారంపెల్లి బాజయ్య అనే యువకులు మృతి చెందడంతో వారి కుటుంబానికి దుబాయ్ వారధి సంఘం సభ్యులు అండగా నిలిచారు.వారి కుటుంబ సభ్యులకు తలో 10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.కాగా గ్రామంలో సేవ,ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దుబాయ్ వారధి సంఘం సభ్యులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దసమందం వెంకటేశ్వర్లు,వాసరి రవి,మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,మాజీ ఉప సర్పంచ్ ఆర్మూరి నరేందర్,దుబాయ్ వారధి సంఘం సభ్యులు తోకల నరేష్,న్యావనంది రాజ్ కుమార్,న్యావనంది రవి,న్యావణంది రమేష్,తొట్లె విష్ణు,జుంబర్తి వసంత్,నాయకులు సుద్దాల నర్సయ్య,డీలర్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు

## ప్రాణాలు పోయిన గుడిసెలను వదులుకోం

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్15,ప్రభాతవార్త:

ప్రాణాలు పోయిన తాము గుడిసెలను వదులుకునేది లేదని కలెక్టరేట్ సమీపంలో సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న ప్రజలు అంటున్నారు. మంగళవారం పోలీసులు గుడిసెలను ఖాళీ చేయించడానికి వందమంది పోలీసులు అక్కడకు చేరుకోగా కొద్దిసేపు గుడిసెవాసులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ మేరకు గుడిసె వాసులు మాట్లాడుతూ గత 3,4సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని ఇక్కడే నివసిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మమ్ములను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. అనేక ఇబ్బందులకు తట్టుకొని నివసిస్తున్నామని అన్నారు.

# ఈ నెల 25 వరకు అగ్నివీర్ రిజిస్ట్రేషన్‌ల గడువు పెంపు

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త:

అగ్ని వీర్ పథకం కింద యువకులు తమ రిజిస్ట్రేషన్లు చేసుకోటానికి ప్రభుత్వం ఈనెల 25 వ తేదీ వరకు గడువు పెంచిందని మెట్పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య తెలిపారు. యువకులు భారతీయ సైన్యంలో చేర్చడానికి అగ్ని వీర్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.అర్హత గల అభ్యర్థులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొంటూ తెలంగాణ రాష్ట్ర కళాశాల ఉన్నత విద్యా కమిషనర్ (సీసీఈ) ఏ.శ్రీదేవసేన సర్క్యులర్ ను జారీ చేశారని ఆయన గుర్తు చేశారు.ఆ సర్క్యులర్ ప్రకారం అగ్నివీర్ పథకం గురించి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సీసీఈ అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లకు జారీచేసిన సర్క్యులర్ లో పేర్కొన్నారని అన్నారు. భారత సైన్యంలో యువకులు చేరి, దేశ సేవ చేయాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య యువతకు పిలుపునిచ్చారు.2025 2026 సంవత్సరంలో అగ్ని వీర్ పథకం కింద యువతను భర్తీ చేయటానికి రిజిస్ట్రేషన్ గడువు తేదీ ఈ నెల 25 వ తేదీ వరకు పెంచిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య యువతకు పిలుపునిచ్చారు

# అమరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ

ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన అమరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని ఎమ్మార్పీఎస్ నేత సతీష్ మాదిగ అన్నారు. జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని షెడ్యూల్ కులాల వర్గీకరణ జీవో ఆమోదం తెలిపిన సందర్భంగా గ్రామ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు కు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో అమల్లోకి తెచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటం నెరవేరింది అన్నారు. యావత్ మాదిగ జాతిరుణపడి ఉంటుందన్నారు.మాదిగ మాదిగ ఉప కులాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



మాజీ సర్పంచ్ నీలం లక్ష్మి నరసయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క గంగారాం, దీకొండ ప్రేమ్ నాథ్, నీలం గంగాధర్, నక్క లక్ష్మణ్,కల్లపల్లి గంగారాం పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇందిరమ్మ ఇండ్ల పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, మనకు వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేయాలని, మన జిల్లాలో రెండు నియోజకవర్గాలకు కలిపి మొత్తం 7000 ఇండ్లు మొదటి విడతలో నిర్మిస్తున్నామని కలెక్టర్ సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పై పలు సూచనలు చేశారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వం మంజూరు చేసిన 3,500 ఇండ్లలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలాలు ఎంపిక చేసిన గ్రామాలలో కొన్ని ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన ఇండ్లను గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ తయారు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అర్హత ఉండి ఇంటి స్థలం ఉన్న దరఖాస్తుల సంఖ్య ప్రాతిపదికగా సదరు గ్రామాలకు, వార్డులకు ఇండ్ల కేటాయింపు ఈనెల 17 లోగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గ్రామాలు, వార్డులలో ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించి, అర్హుల జాబితాలో నుంచి మొదటి విడత మంజూరు చేసేందుకు గ్రామానికి అలాట్మెంట్ చేసిన ఇండ్ల సంఖ్యకు లబ్ధిదారుల ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 21 లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి ప్రతి గ్రామానికి,వార్డుకు అలాట్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల కు లబ్ధిదారుల జాబితా వివరాలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీల నుంచి సమాచారం రాకపోతే సంబంధిత ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఎంపీడీఓ లకు సూచించారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్ల లబ్ధిదారులకు ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడి ఈనెల 22 నుంచి ఏప్రిల్ 30 వరకు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని, ఎవరైనా అనర్హులు ఉంటే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. మే 2,2025 న ప్రతి గ్రామంలో అర్హుల జాబితా అతికిస్తామని, జిల్లా ఇంచార్జి మంత్రి తుది ఆమోదంతో మే 5 తరువాత ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలు పంపిణీ మండల కేంద్రాలకు అందించడం జరుగుతుందని అన్నారు.మండలాల వారిగా స్థానిక ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీకి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ కమిటీ లో నుంచి జాబితా తెప్పుకునే అంశంలో అధికారులు, ఆర్డిఓ ప్రత్యేకంగా పర్యవేక్షి ంచాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు నాలుగు దశలలో సహాయం అందుతుందని, బేస్మెంట్ పూర్తయితే 1లక్ష రూపాయలు, లెంటల్ లెవెల్ పూర్తయితే 1లక్ష , స్లాబ్ నిర్మాణం జరిగినప్పుడు 2 లక్షలు, ఇంటి నిర్మాణం మొత్తం పూర్తయిన తర్వాత 1 లక్ష చొప్పున మొత్తం 5 లక్షల రూపాయల ప్రభుత్వం నుంచి విడుదల చేయడం జరుగుతుందని అన్నారు .మన జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాలలో 1023 ఇండ్లు మంజూరు చేశామని, వీటిలో 282 ఇండ్లు మాత్రమే ఇప్పటివరకు మార్క్ చేయడం జరిగిందని, పెండింగ్ లబ్ధిదారులతో చర్చించి ఇండ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించేలా చూడాలని, ముందస్తుగా నిధులు ఇబ్బందులు ఉన్నవారికి స్వశక్తి మహిళా సంఘాల ద్వారా రుణం అందించి పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాధా భాయి, పిడి. హౌసింగ్ శంకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి , జడ్పీ సీఈఓ వినోద్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# వర్గసమాజం ఉన్నంత వరకు వర్గ పోరాటాలు సాగుతూనే ఉంటాయి

న్యూడెమోక్రసి కేంద్ర కమిటీ సభ్యులు

ఎస్.వెంకటేశ్వరరావు

బయ్యారం,ఏప్రిల్15,ప్రభాతవార్త:

వర్గసమాజం ఉన్నంత వరకు వర్గ పోరాటాలు సాగుతూనే ఉంటాయని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో ఐఎఫ్‌టియు మాజీ జాతీయ కార్యదర్శి ముక్తార్ పాషా స్మారక స్థూపాన్ని ఆవిష్కరించగా ఆ పార్టీ మహిళా సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు వి.సంధ్య జెండా ఆవిష్కరించారు. పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఆవునూరి మధు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన సభలో వక్తలు ప్రసంగిస్తూ దేశంలో మతోన్మాద ఫాసిస్టు ప్రమాదం ముంచుకొస్తుందని శ్రామికవర్గంపై దాడులు అణిచివేతలు పెరుగుతు న్నాయన్నారు. సామ్రాజ్యవాద, భూస్వామ్య దళారి పెట్టుబడిదారి శక్తులను ఎదుర్కోవడానికి విప్లవ శక్తుల ఐక్యత తక్షణ అవసరం ఉందన్నారు. దోపిడిలేని నమ, సమాజాన్ని నిర్మించటమే పాషాకు అర్పించే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పర్వత కోటేష్, శివారపు శ్రీధర్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## రాజ్యాంగాన్ని రాసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



భారత రాజ్యాంగాన్ని రాసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు జువాడి కృష్ణారావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో మంగళవారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో కృష్ణారావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వివరించారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అందరిని ముందుకు తీసుకువెళ్లాలని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినారున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, నాయకులు పెంట లింబాద్రి, సింగల్ విండో చైర్మన్ అంకతి రాజన్న, దేశెట్టి రాజిరెడ్డి, వెంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ప్రోగ్రాం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఆదర్శ పాఠశాల ఇబ్రహీంపట్నంలో మంగళవారం సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై అనిల్ కుమార్ యాదవ్ హాజరై విద్యార్థులకు సేఫ్టీ అండ్ సెక్యూరిటీ అనే అంశాల పైన అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతాయి, ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ఎందుకు ధరించాలి, కారులో ప్రయాణం చేసే సమయంలో సీట్ బెల్ట్ అవసరం ఏమిటి, మద్యం తాగి వాహనాలు నడిపినట్లయితే అయితే ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి అని తెలియజేశారు. అలాగే వాహనాలకు, మనుషులకి ఇన్సూరెన్స్ ఆవశ్యకత సకాలంలో ఇన్సూరెన్స్ తీసుకోవడం ఎంత లాభమో తెలియజేశారు. హెల్త్ ఇన్సూరెన్స్ పట్ల కూడా అవగాహన కలిగించారు. ఈరోజుల్లో సైబర్ క్రైమ్ గురించి వాట్సప్ ఫేస్బుక్ ట్విట్టర్ వాడకం వలన లాభాలతో పాటు నష్టాలు ఉన్నాయని తెలిపారు. అలాగే అపరిచిత వ్యక్తులు ఓటీపీ అడిగినప్పుడు చెప్పవద్దని, ఫోటోలు షేర్ చేయవద్దని తెలియజేశారు. ప్రమాదాలు సంభవించినప్పుడు పోలీసులు, ఫైర్ సిబ్బందిని ఎలా సంప్రదించాలి ఇంట్లో ట్లో పెద్దలకు ఎలా తెలియజేయాలి ఇలా అనేక అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్, అధ్యాపకులు నరేష్, స్వర్ణలత, ఉజ్వల, మహేష్, రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

# గ్రామాల్లో సమాచార వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి

### డయల్ 100 కాల్స్ కు వెంటనే స్పందించాలి!!

### జిల్లా ఎస్పీ మహేష్ బి గితే!!

### నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు సందర్శ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గ్రామాల్లో పోలీసు అధికారులు సిబ్బంది పర్యటిస్తూ ఎప్పటికప్పుడు సమాచార వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశించారు. డయల్ 100 కాల్స్ కు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని పరిష్కరించాలని కోరారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్, మండల పరిధిలోని నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టును సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో 5 ఎస్ అమలు తీరు, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులు, నమోదు అవుతున్న కేసుల వివరాలు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న కేసులపై ఎస్పీ రివ్యూ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని, పోలీస్ అధికారులు, సిబ్బంది స్టేషన్ పరిధిలోని గ్రామాలు, వార్డులు పర్యటిస్తూ సమాచార వ్యవస్థ పటిష్టం చేయాలని అధికారులకు సూచించారు. డయల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది, అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని,



పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలోని చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రౌడి షీటర్స్ వారి నేల చరిత్ర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేస్తూ గంజాయి నివారణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి వలన కలుగు అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు శ్రీనివాస్, మొగిలి, ఎస్.ఐ ప్రేమనందం సిబ్బందులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన కూడళ్లలో, అప్రోచ్ రోడ్డు ల వద్ద స్పీడ్ బ్రేకర్లు లేనందున అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి ప్రదేశాల్లో రబ్బర్ స్ట్రిప్స్ , స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి సంబధిత అధికారులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్లపై వ్యూ అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తిస్థాయిలో తొలగించాలని, పెద్దగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతూ రావాలని, దాని కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని, అవసరమైన చోట డివైడర్లు స్పీడ్ బ్రేకర్లు,స్పీడ్ కంట్రోల్ సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. సరుకు రవాణా వాహనాలు ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, జిల్లాలోని



ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య ఆర్ అండ్ బీఈ.ఈ. వెంకట రమణయ్య , జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ , మున్సిపల్ కమిషనర్లు, సమ్మయ్య, పి.అర్.ఈఈ సుదర్శన్ రెడ్డి , జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు, ఆర్.టి.సి. అధికారులు, నేషనల్ హైవేస్, రీజినల్ ట్రాన్స్పోర్ట్ కమిటీ మెంబర్ సంగీతం శ్రీనాథ్, అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లు మానుకోవాలి

*ఇల్లంతకుంట, ప్రభాతవా*

యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామస్తులకు కమ్యూనిటీ పోలీస్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అవగాహన సదస్సును ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ ఎండాకాలంలో రాత్రి సమయమున ఎక్కువగా దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందని, దానిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే యువత చెడు మార్గంలో వెళ్లకుండా , సరైన మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. యువత గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలు కి దూరంగా ఉండాలని, వాటితో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులలో సమస్య ఎదురైనచో డయల్ 100 ఉపయోగించుకోవాలని, పోలీసులు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మహిళలు మరియు చిన్న పిల్లలపై జరుగుతున్న



అఘాత్యాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసులు ప్రజా సేవలో ఎప్పుడు అందుబాటులో ఉంటారని సూచించారు.

## దళారులకు ధాన్యం విక్రయించరాదు

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*



ఆరుగాలం కష్ట పడి రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించరాదని మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ చైతన్య, ప్రసాద్ పేర్కొన్నారు. మండలములో ని వల్లంపట్ల, కందికట్కూర్, వంతడుపుల, నారెడ్డిపల్లె, తాళ్లపెల్లి, ఓబులాపురం, రహీంఖాన్ పేట, పొత్తూరు తదితర గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించారు. ప్రభుత్వమద్దతు ధరను రైతులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎపిఎం వాణి శ్రీ, ఏఈవో రవళి, మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ముత్యం అమర్ కుమార్, మ్యాకల శ్రీనివాస్, రాజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపెల్లి తిరుపతి, నేరెళ్ల విజయ్, లక్ష్మారెడ్డి, జంగిటి కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ రోషాల్, వెలిశాల జ్యోతి, మంజుల, సుజాత, అనిత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల నూతన అధ్యక్షులకు సన్మానం

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*



కాంగ్రెస్ మండల అధ్యక్షునికి వల్లంపట్ల గ్రామశాఖ మంగళవారం సన్మానం చేసింది. మండల కాంగ్రెస్ అధ్యక్షులు గా నూతనంగా ఎన్నికైన కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ని వల్లంపట్ల గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి షాలువాతో సన్మానించారు. అంతేకాకుండా మహిళా మండల అధ్యక్షులుగా ఎన్నికైన వెలిశాల జ్యోతిని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎలగందుల ప్రసాద్, మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాస్, మల్లారెడ్డి, విజయ్, రాజేశం, ఆంజనేయులు, సురేందర్ రెడ్డిపాల్గొన్నారు

## మల్లారెడ్డిపేటలో వాటర్ షెడ్ ప్రాముఖ్యత యాత్ర

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*




నీటి సంరక్షణ పనుల గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో మంగళవారం అధికారులు వాటర్ షెడ్ ప్రాముఖ్యత యాత్ర ప్రా రంభించారు. వాటర్ షెడ్ ప్రావఖ్యతపై గ్రామస్తులకు అ వగాహన కల్పించారు. నీటిని వృధా చేయకుండా కోరారు. నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అనుముల రాజేందర్ ను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు అధికారి శ్రీహరి, డిపిఎం పద్మయ్య, ఏపీవో అరుణ, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, వాటర్షెడ్ టివో రమేష్, ఏపీడి సుధారాణి, రమేష్, ఏపీఎం సుదర్శన్, సిబ్బంది అర్షద్ పాషా నాగరాజు, భార్గవ చారి, రాజు, సురేందర్, లావణ్య, జ్యోతి లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఆయిల్ పామ్ సాగు, లాభాలు బాగు..

**మానకొండూర్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కోతకు వచ్చిన అయిల్ పామ్ పంటను కొనుగోలు ప్రక్రియ చేపట్టినట్లు లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు మంగళవారం తెలిపారు. మానకొండూరు మండలం వేగురుపల్లి గ్రామం లో కోతకు వచ్చిన ఆయిల్ పామ్ పంటను టన్ను కు రూ. 21 వేల చొప్పున కొనుగోలు చేసినట్లు లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహాలు అందజేసి ప్రతిష్టాత్మకంగా రైతులతో ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయించారని, వేగురుపల్లి గ్రామంలో మొదటగా ఆయిల్ ఫామ్ 5.30 ఎకరాలలో నాటిన నందికొండ ముత్తారెడ్డి పంట మూడేళ్ల రెండు నెలలకు కోతకు వచ్చిందన్నారు. దీంతో ఒప్పందంలో భాగంగా మొక్కలను అందించిన లోహియా ఎడిబిలయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు పంట చేను వద్దకు వచ్చి కొనుగోలు చేశారు. అత్యధిక ధరకు కొనుగోలు చేయడంతో రైతు ఆనందం వ్యక్తం చేశాడు. కూలీల ఖర్చు లేకుండా ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేయడం లాభదాయకంగా ఉందని సదరు రైతు పేర్కొన్నారు. రైతులు పండించిన అయిల్ పామ్ నాణ్యమైన పక్వానికి వచ్చిన గెలలను లోహియా ఏడీబిల్ ఆయిల్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ వారు కొనుగోలు చేసి రైతులకు వారం రోజుల్లో డబ్బులు నేరుగా రైతు ఖాతాల్లో జామచేస్తున్నట్లు ప్రాజెక్టు మేనేజర్ కే.విజయ్ కుమార్, కరీంనగర్ వారు తెలుపుతున్నారు.



## బిఆర్ఎస్ రథోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ...

### మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్...

**మానకొండూర్, ప్రభాతవార్త:**

ఈనెల 27న వరంగల్ జిల్లా , ఎల్కతుర్తి మండలంలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ సభను విజయవంతం చేయాలని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలో ని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మండల పార్టీ నేతలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ రథోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో నిర్వహించే బిఆర్ఎస్ సభ కు నియోజకవర్గంలో నుండి 12 వేల మంది వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఈ సభకు కార్యకర్తలు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, మండల నాయకులు శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, గోపాల్ రెడ్డి, రెడ్డి సంపత్ రెడ్డి, గోపు శ్వర్ రెడ్డి, గుర్రం కిరణ్, పున్నం మల్లయ్య, సందీప్, రాజశేఖర్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాదం

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**

కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న హనుమాన్ స్వాముల బిక్షా కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయ్యింది. గత ఆరురోజులుగా కొండగట్టుకు పాదయాత్రగా వెళ్తున్న స్వాములు, భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఏప్రిల్ 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు రోజూ 300 మందికి పైగా అన్నప్రసాదం అందజేశారు. మంగళవారం కొత్తపల్లిలోని జయపాల్ రెడ్డి ఫామ్ హౌజ్ లో జరిగిన బిక్షకు కొత్త జయపాల్ రెడ్డి, డి సంపత్ లు దాతలుగా వ్యవహరించగా... పలువురు ఆంజనేయ స్వామి దీక్షాపరులు, భక్తులు హాజరయ్యారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. దాదాపు 300 మంది ఆంజనేయ స్వాములకు సంపత్ ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని వడ్డించారు..



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ అవగాహ

**శంకరపట్నం, ప్రభాతవార్త:**

మండలంలోని ఎరడపల్లి గద్దపాక గ్రామాలలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, చంటి పిల్లలకు పోషక ఆహారంపై కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీమతి హాజరై మాట్లాడారు మూడు, ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి పాఠశాలకు తల్లిదండ్రులు పంపాలని, ప్రాథమిక విద్యపై పోషకాహారం పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాథమిక వైద్యాధికారి గొట్టే శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుణ పద్మ డాక్టర్ సురేష్ అంగన్వాడి టీచర్లు శోభ కరుణ కాంత రాజమణి హెల్త్ సూపర్వైజర్ అనీలు గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.



## బొమ్మ వినయ్ కి సన్మానం

**భీమారం, ప్రభాతవా**

ఎన్ని సంపదలు ఉన్న చదువే తమ బతుకులు మారుస్తాయని భావించి ఇటీవల 4 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన బొమ్మ వినయ్ ను మన్నెగూడెం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన బొమ్మ వినయ్ ఈ మధ్యే వెలువడిన ప్రభుత్వ ఉద్యోగాలలో నాలుగు ఉద్యోగాలు పొందడం చాలా సంతోషంగా ఉందని వినయ్ కి గ్రామస్తులు, యువజన సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తేలు నరేష్, అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్, తేలు రాజేందర్, ఉపఅధ్యక్షులు ఉమ్మడి రవి, సంఘ సభ్యులు తేలు భూమేష్, ఉమ్మడి అభి, చిన్నరాజం, బొమ్మ నరేష్, తెలు అంజయ్య, జంగం నరహరి, ఆరె రెడ్డి, ఉమ్మడి మహేష్ మరియు సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## చిన్నమెట్ పల్లి లో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అమలు పరచడంలో అంబేద్కర్ ఆశయాలకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల మండలం లోని చిన్నమెట్ పల్లి గ్రామం లో ఏఐసిసి పిసిసి పిలుపుమేరకు ఈరోజు నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా పాదయాత్రలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి,కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు బోయినపల్లి సత్యనారాయణ రావు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెనుమాండ్ల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేశం గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, నాగునూరి గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధర్, సరికెల నరేష్, చిన్న మెట్టుపల్లి గ్రామ మండలకాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు

**కోరుట్ల రూరల్, ప్రభాత వార్త**

కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామం లో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమళ్ళ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆసి రెడ్డి రాజేశం, రంజిత్ రెడ్డి, కాశిరెడ్డి జనార్ధ న్,వి డి సి సభ్యులు ఆయా కుల సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబానికి పరామర్శ...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్,పొన్నం వెంకటేష్ అమ్మమ్మ పొన్నం బాలవ్వ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందగా మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేసిన కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆయనతోపాటు స్థానిక నాయకులు బీనపల్లి రాజయ్య, గుర్రం జగదీష్, వేల్పుల మల్లయ్య, గుంటి వెంకటేష్, కోహెడ రాములుతదితరులు పాల్గొన్నారు



# వడ్లు కొనుగోలు చేయాలని సిపిఎం డప్పుచాటింపు...

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

జిల్లాలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, కొనుగోలు చేపట్టాలని ప్రభుత్వ, అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ డప్పు చాటింపు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు మేల్కొని కొనుగోలు సెంటర్లు ప్రారంభించి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తిమ్మాపూర్ మండల కేంద్రంలో ధాన్యం కల్లాల దగ్గర జరిగిన రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికార యంత్రాంగాన్ని మేల్కొల్పే డప్పు చాటింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ గత 15 రోజుల నుండి జిల్లాలో వరి కోతలు ప్రారంభమైనాగాని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా కనీసం 20 కేంద్రాలు కూడా ప్రారంభం కాలేదని అన్నారు. ప్రారంభించిన కొద్దిపాటి కొనుగోలు కేంద్రాలు రిబ్బన్ కట్ చేసి,కొబ్బరికాయలు కొట్టి గాలికి వదిలేస్తున్నారని, వరి ధాన్యం కొనుగోలు నేటికీ జిల్లాలో ఒక్క క్వింటాల్ ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం దిగుబడి కి ముందే అధికార యంత్రాంగం ఎందుకు ప్రణాళికలు, తగిన ఏర్పాట్లు సిద్ధం చేసుకోలేదని ప్రశ్నించారు. ఒకపక్క వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షాల ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో రైతులకు పండించిన పంటను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వమే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, మరోపక్క ప్రైవేట్ దళారులు కనీస మద్దతు ధర కంటే తక్కువతో కొనుగోలు చేస్తున్నారని అన్నారు. దీనితో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం మూలంగా, పండించిన పంటను కాపాడుకునే అవకాశం లేక విధి లేని పరిస్థితిలో రైతాంగం నష్టానికైనా ప్రైవేట్ దళారులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాలుకు 1700 రూపాయలకు అమ్ముకుంటున్నారని దీంతో రైతు క్వింటాలుకు ఐదు నుండి 600 నష్టపోతున్నాదని అన్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో ప్రకారం కనీస మద్దతు ధర కల్పించాలని, బోనస్ క్వింటాలుకు 500 అన్ని రకాల వరి ధాన్యానికి ఇవ్వాలని, కొనుగోలు జరిగిన రెండు రోజుల్లో రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు సరిపడా గన్ని సంచులు,సుతిల్ దారాలు, తార్పాలిన్లు, రవాణా సౌకర్యం, కొనుగోలు కేంద్రాలలో మంచినీటి సౌకర్యం, టెంటు నీడ సౌకర్యం, బాత్రూమ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో రైస్ మిల్లర్లు ఒక బస్తా మీద ఐదు కిలోల చొప్పున రైతులను నిలువు దోపిడీ చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు జిల్లా అధికారులు రైతులకు ఎటువంటి కటింగులు లేకుండా సంచి బరువు తీసేసి 40 కిలోలు కాటా వేయాలని, ఎక్కువ తూకాలు వేయకుండా కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైస్ మిల్లలతో కుమ్మక్కై మ్యాచర్ రావట్లేదు అని చెప్పి ఒక్క క్వింటాలకు 8 నుంచి 10 కిలోల దోపిడీ గతంలో జరిగిందని దాన్ని ఈసారైనా నిలువరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అన్ని గ్రామాలలో యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, ప్రైవేట్ దళారుల బారి నుండి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులందరిని ఐక్యం చేసి ఎక్కడికి అక్కడ దశలవారీగా గ్రామస్థాయిలోనే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాతంగి శంకర్, మండల నాయకులు మాతంగి వెంకటస్వామి వేనంక కుమార్, నాగరాజు, వేల్పుల కుమార్, ఆడిచర్ల ,వెంకటేష్ బోల్ల మొగిలి ,గడ్డి రాజయ్య, మాతంగి వెంకటేష్ ,శంకర్ పాల్గొన్నారు.



# భూ భారతిపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్,ప్రభాతవార్త:*

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంపై సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టం రూపొందించిందన్నారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. 17వ తేదీ నుంచి ప్రతి మండలంలో భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పన చేయాలన్నారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టంపై ప్రజలకు సలహాలు,సూచనలు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. సదస్సుల నిర్వహణలో భాగంగా క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించాలని అన్నారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సుల వేదికల వద్ద సరైన ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, తహసిల్దార్లు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ రజితోత్సవ సభకు కార్యకర్తలు భారీగా తరలి రావాలి

### మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి....

*శంకరపట్నం, ప్రభాతవార్త:*

ఈనెల 27న ఎల్కతుర్తి లో జరిగే భారతీయ రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు టిఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మానకొండూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఓ ఫంక్షన్ హాల్ లో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి, రసమయి బాలకిషన్ ముఖ్యఅతిథిగా హాజరై బిఆర్ఎస్ రజతోత్సవ గోడపత్రికలను, ఆవిష్కరించి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకల సభ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించడం జరుగుతుందని, అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాను ఎగరవేసి పార్టీ శ్రేణులు రజతోత్సవ సభకు తరలిరావాలని, పార్టీ కార్యకర్తలకు , తెలంగాణ ఉద్యమకారులకు, అభిమానులకు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మహిపాల్, మాజీ జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పొద్దుటూరి సంజీవరెడ్డి, పాలకవర్గ సభ్యులు బోద సుధాకర్, తాజా మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి, తాజా మాజీ సర్పంచులు వెంకట రమణారెడ్డి, చుక్కల రవి, విజయ్ కుమార్ రెడ్డి, కిషన్ రావు, అనుమ శ్రీనివాస్, వసంత నరసింహారెడ్డి, సుష్మ మహేష్, లతా సంపత్, తాజా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పెద్ది శ్రీనివాసరెడ్డి, తాజా మాజీ ఎంపిటిసిలు గుర్రం రామస్వామి, భూమ సంపత్, గాండ్ల తిరుపతి, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, పార్టీ నాయకులు ఉమ్మెత్తల సతీష్ రెడ్డి, ఖాజా కలీం, గుర్రం శ్రీకాంత్ గౌడ్, రవి, తిరుపతి రెడ్డి, రమేష్, మేడుదుల ఐలయ్య, రాజయ్య, లతోపాటు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారులు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్,ప్రభాతవార్త:*

జిల్లాలోని అన్ని మండలాల్లో పైలట్ గా ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష



నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో కొంత మందికి ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన ఇండ్లను గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ జాబితా తయారు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో మంజూరైన అన్ని ఇండ్లకు త్వరితగతిన 100 శాతం మార్కింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులతో చర్చించి ఇండ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రూఫ్ లెవెల్ వరకు పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, జడ్పీ సీఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మొలంగూర్ సీడ్స్ కంపెనీలో కార్మిక గదులను డాగ్ స్క్వాడ్ తో తనిఖీ రూరల్ సీఐ పులి వెంకట్

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

మండలంలోని మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద కావేరి, చైతన్య సీడ్స్ లో పని చేస్తున్న కార్మికుల గదులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ ఎస్సై కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో నార్కొటిక్ డాగ్ స్క్వాడ్తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి హమాలీ గా పని చేస్తున్న కార్మికులు గంజాయి కానీ ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా వారి ఆధార్ కార్డులను వేలిముద్రలను సేకరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుధాకర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత వైభవంగా శ్రీ సీతారాముల రథోత్సవం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని కమలాపూర్ మండల కేంద్రంలో మంగళవారం సీతారాముల రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్థానిక రామాలయం దేవాలయంలో సీతారాముల



విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారామచంద్రుల ఉత్సవ మూర్తులను, ఊరేగింపుగా తీసుకువచ్చి, ప్రత్యేకంగా అలంకరించిన రథంపై అధిష్టింపజేశారు. అనంతరం రథానికి పూజలు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, భక్తులు, పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులందరూ రథోత్సవంలో సీతారామచంద్ర స్వాములను దర్శించుకున్నారు. జై శ్రీరామ్ అంటూ పనగట్ల నుండి రామాలయం వరకు భక్తులు రథాన్ని లాగారు. అనంతరం సీతారాముల విగ్రహాలను రామాలయంలోకి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేసి యధాస్థానానికి చేర్చారు. అనంతరం రామాలయం వద్ద ప్రసాదాన్ని వితరణ చేశారు.

## ఈ నెల 17న కమలాపూర్ లో మందకృష్ణ మాదిగకు సన్మానం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 17న ఉమామహేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగే ఈ కార్యక్రమాన్ని పుల్ల వంశస్థులు



ఏర్పాటు చేశారు. గత 30 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేసి ఎన్నో ఒడిదుడుకులు ఎదురైన ఉద్యమాన్ని వదిలిపెట్టకుండా వర్గీకరణ సాధించే వరకు పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి హన్మకొండ జిల్లాలోని మాదిగ, ఇతర కులస్తులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఎస్పి పుల్ల సంజీవ రావు, ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత రాజన్న సిరిసిల్ల ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును, ఆరోగ్య ఆయుష్ మందిర్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో రికార్డులను, మందులను పరిశీలించి, సిబ్బందికి సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ రేణు ప్రియాంక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పెంపు హర్షణీయం

**-- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ల్యాగల దేవయ్య**

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఈనెల 14 తో ముగిసిన నేపథ్యంలో ఆన్‌లైన్



సేవల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో గడువును మరో 10 రోజులు అనగా ఈనెల 24 వరకు గడువును పొడగించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ బోయినిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ల్యాగల దేవయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం లకు మండల యువత పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గడువు పెంపుతో దరఖాస్తు చేసుకోని యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవయ్య కోరారు.

## హుజురాబాద్ హాకీ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ హాకీ క్లబ్ కమిటీ ఎన్నిక మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలోని హాకీ క్లబ్ ఆవరణలో అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, గుడ్డేలుగుల సమ్మయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా



తోట రాజేంద్ర ప్రసాద్, సెక్రటరీగా బొడిగె తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులుగా భూసారపు శంకర్, ఆరెల్లి రమేష్, వేముల రవి కుమార్, ఎండీ. యూసుఫ్, జాయింట్ సెక్రెటరీగా శ్యాం సుందర్, సిహెచ్ రాజు, జి. ప్రదీప్, ఎన్. సాయి కృష్ణ, ట్రెజరరీగా ఏం. రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కే. రాజేష్, ఎస్. విక్రమ్, యు. భాస్కర్ రెడ్డి, ఏం. వినయ్, పి. సాంబరాజు, కోచ్ గా ఎం. విక్రమ్, సలహాదారులుగా జి. సమ్మయ్య, పవన్ కుమార్, బి. రఘు, సిహెచ్. శ్రీనివాస్, కే. బిక్షపతి, ఇ. జాని, నల్ల బాలరాజు, కార్యవర్గ సభ్యులుగా పరబ్రహ్మం, సన్ని, వినీత్, విపుల్, రోహన్, రాజ్ కుమార్, వంశీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... గత 30 సంవత్సరాలుగా హాకీ కి తోడ్పాటు అందిస్తూ అనేక టోర్నమెంట్లు నిర్వహించామని, టోర్నమెంట్లు నిర్వహించేందుకు హాకీ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు సజ్జు తో పాటు తదితరులు పాల్గొన్నారు.


## అహల్య నగర్ లో ఎలక్ట్రిక్ బైక్ దగ్ధం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని అహల్య నగర్ లోని బోర్నపల్లి రోడ్డుపై మంగళవారం ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం దగ్ధమైంది. వివరాల్లోకి వెళ్తే... ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో ఎలక్ట్రిక్(ఎడిఎంఎస్) వాహనం నుండి మంటలు వస్తుండడం గమనించి వాహనాన్ని వదిలేసి వెళ్ళిపోయారు. ద్విచక్ర వాహనం దగ్ధం అవుతున్న సమాచారం తెలుసుకున్న హుజురాబాద్ ఫైర్ స్టేషన్ సిబ్బంది వచ్చి మంటలను కాగా వాహనం ఎవరిది అన్న విషయం తెలియాల్సి ఉంది.



# హుజూరాబాద్ వార్త



## మున్సిపల్ కమిషనర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్ సోమవారం జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలను తూతూ మంత్రంగా నిర్వహించి, అరగంటలో ముగించడం, అక్కడికి బిజెపి పార్టీ నాయకులు రాగానే ప్రోగ్రాం ముగిసిందని మున్సిపల్ కమిషనర్ వెళ్తుంటే బిజెపి నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, ఆకుల రాజేందర్ ప్రశ్నించగా కమిషనర్ ఆయాజ్ మీరు మమ్మల్ని రిక్వెస్ట్ చేసుకోవాలి, బే, ఏ ఉకో అంటూ అవమానపరిచే విధంగా మాట్లాడటాన్ని మేము అవమానకరంగా భావిస్తున్నామని మున్సిపల్ మాజీ



చైర్మన్ శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్ అన్నారు. దళిత నాయకులు అంటే మీకు ఎందుకు ఇంత చిన్నచూపు అని, ఇప్పటికైనా మీరు మాట్లాడినా మాటలు రెండు రోజుల్లో వెనక్కి తీసుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేని యెడల కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఆయన అధికార పార్టీకి ఒక విధంగా, ఇతర పార్టీలను మరో రకంగా చూడటం మానుకోవాలని, మున్సిపల్ ఆఫీస్ లో మొన్న మీరు రెండు మేకలు కోసి విందు ఏర్పాటు చేయడం ఏంటని, ఆ నిధులు ఎక్కడి నుంచి ఖర్చు పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, మోతే స్వామి, ఇటుకాల స్వరూప, బల్సుకూరి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, కొమ్ము అశోక్, శీవర్ల ప్రవీణ్, ముకుంద సుధాకర్, కురిమిండ్ల అశోక్, కొండపర్తి ప్రవీణ్, పొనగంటి రవి, కసుమల్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వడ దెబ్బ పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

**-- హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి**

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణోగ్రతలు పెరగటం వల్ల కార్మికులు వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, కార్మికులు అప్రమత్తంగా ఉండాలని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట పట్టణంలోని ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులకు వడ దెబ్బ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇటుక బట్టి కార్మికులకు వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు కార్మికులు అందరూ రోజుకి 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు త్రాగాలని, బయటికి వెళ్లినప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని కార్మికులకు సూచించారు. ఎండ వేడిమికి డిహైడ్రేషన్ కాకుండా ఉండడానికి ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఇటుక బట్టి కార్మికులందరికీ ఓఆర్ఎస్ పాకెట్స్ ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ అరుణ, ఏఎన్ఎం రజిత, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆశ కార్యకర్తలు రహీమా, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో పాలకుడు మారాడు కానీ పాలనలో మార్పు రాలేదు

**-హిందూ భావజాలంతో బిజెపి కార్యకర్తలు ముందుకు సాగాలి**

**-బిజెపి ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో పాలకుడు మారాడు కానీ పాలనలో మార్పు రాలేదని బిజెపి ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. పట్టణంలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో ఇటీవల భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ గా గెలుపొందిన చిన్నమైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ మల్క కొమురయ్య లకు ఆత్మీయ సన్మాన అభినందన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో కష్టపడ్డ పార్టీ నాయకులు, ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్ని కల్లోనూ ప్రతి కార్యకర్త హిందూ భావజాలంతో ముందుకు సాగాలని, బీజేపీ విజయానికి కృషి చేయాలని కోరారు. ధరణి పేరుతో గతంలో జరిగిన భూ అక్రమాలకు బాదితుల పక్షాన నిలి చిన కాంగ్రెస్కు ప్రజలు అధికా రాన్ని అంటగట్టారని, ఇప్పుడు భూ భారతి పేరుతో అదే దారిలో కాంగ్రెస్ నడుస్తుందని భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వా నికి స్పష్టమైన లక్ష్యం దిశ లేదని ఆందో ళన వ్యక్తం చేశారు. మంత్రి పదవుల కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బజారున పడుతున్న తీరును ప్రజలు గమ నిస్తున్నారని, తాగునీటి సమస్యలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల అవస్థలు, అకాల వర్షాల వల్ల పంట నష్టాల సమస్యలు పట్టింపు లేదు గాని, కాంగ్రెస్ నాయకులు పదవుల కోసం పోటీ పడుతుండటం



దుర దృష్ట కరమని అన్నారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి, కొమురయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణా రెడ్డి, కాశీపేట లింగయ్య, గోమాసా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి, అర్జున్ రావు, కందుల సంధ్యా రాణి, గుర్రాల మల్లేశం, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్, నాగరాజు, కామాని రాజేంద్రప్రసాద్, బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అనేది ఉద్యోగంలో సహజం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

బదిలీ అనేది ఉద్యోగంలో సహజమని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఎం.రాముడు అన్నారు. సింగరేణి ఆర్జీ2 ఏరియా జీఎం కార్యాలయంలో ఏరియా సర్వే అధికారిగా విధులు నిర్వహించి మందమర్రి ఏరియాకు బదిలీపై వెళ్తున్న బూక్య దేశాయిని జీఎం కార్యాలయం అఫిషియేటింగ్ జీఎం, ఏరియాలోని అధికారులు శాలువాలతో సన్మానించి, జ్ఞాపిక



అందజేశారు. ఆర్జీ2 ఏరియాలో ఆయ ఎంతో సమర్ధ వంతంగా పని చేశారని, బదిలీపై వెళ్ళిన చోట కూడా ఇదే స్ఫూర్తి కొనసాగించి, మంచిపేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఎజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజీఎం ఐఇ మురళీకృష్ణ, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బదోపాధ్యాయ, డిజీఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, డిజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఎస్ఇ పర్చేజ్ పండరీనాథ్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ఐటీ ప్రొగ్రామర్ అశ్వని తదితరులున్నారు.

## చిత్ర కళాకారులను గుర్తించి, ఆర్థికంగా ఆదుకోవాలి

**ఘనంగా ప్రపంచ చిత్రకళా దినోత్సవ వేడుకలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం చిత్ర కళాకారులను గుర్తించి, ఆర్థి కంగా ఆదుకోవాలని పెద్ద పల్లి జిల్లా ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు చిప్పకుర్తి సత్య నారాయణ కోరారు. ప్రపంచ చిత్రకళా దినోత్స వాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిత్రకళాకారుల సమస్యలను కార్మిక సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు మల్లెబోయిన మోహన్, ఆరెపల్లి దేవరాజ్, కొత్తూరి మోహన్, మాతంగి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులతో కలిసి రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ వర్గాలకు చెందిన మహిళా లబ్ధిదారులకు మొదటి విడతగా రూ.లక్ష విలువైన చెక్కులను అందజేసినట్లు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన సోగాల సంజీవ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



భారత రిపబ్లిక్ పార్టీ పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌ఛార్జి సోగాల సంజీవ్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. కాటారం మండలం ధన్వాడలోని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్వగృహంలో మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, మంత్రి శ్రీధర్‌బాబు సోగాల సంజీవ్‌కు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు ఆయనకు సూచించారు.

## ఈ నెల 20న గోదావరిఖనిలో యువ కార్మికుల సదస్సు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం ఈ నెల 20న గోదావరిఖనిలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆధ్వర్యంలో యువ కార్మికుల సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం తెలిపారు. మంగళవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియా వర్క్ షాప్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో ఇంకో ఐదు సంవత్సరాల వరకు బొగ్గు నిల్వలు ఉన్నాయని, కొత్త గనులు వస్తేనే సింగరేణి మనుగడ కొనసాగుతుందని, లేకుంటే యువ కార్మికులకు ఉద్యోగ భద్రత కరువయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఈ సదస్సులో పలు నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని, ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం పాల్గొని తమ సందేశాలు ఇస్తారని, యువ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆఫీస్ బేరర్ దొంత సాయన్న, డిపార్ట్మెంట్ కార్యదర్శి బలుసు రవి, నాయకులు చంద్ర మోహన్, రాజకిషోర్, ఊరడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త:



మే 20న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు అనుబంధం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్‌సిఇయు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావు పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియా వర్క్‌షాప్‌లో ఆరెపల్లి రాజమౌళి అధ్యక్షతన మంగళవారం యూనియన్ గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ మార్చి 18న న్యూఢిల్లీలో కేంద్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు సమావేశమై కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న కొత్త లేబర్ కోడ్సు ఉపసంహరించుకోవాలని, బొగ్గు గనుల వేలం ఆపి కోల్ ఇండియా, సింగరేణిలకు కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, ప్రైవేటీకరణ విధానాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మే 20 ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. బిజెపి ప్రభుత్వం కుట్రలను తిప్పి కొట్టి సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటిస్తే తప్ప ఈ ప్రభుత్వం వెనకడుగు వేయదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, తోట నరహరి రావు, ఆసరి మహేష్, పి.రాజేశ్వర చారి, ఎం.రాజేశ్వర రావు, నంది నారాయణ, బాదే రవి, సంతోష్, బొడ్డుపల్లి రవి, కే.సంతోష్ కుమార్ తదితరులున్నారు.

## కరసేవకులకు బిజెపి నేతల ఘన సన్మానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా అయోధ్యలో రామమందిరం నిర్మాణం చేయాలని సుమారు 35 సంవత్సరాల క్రితం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం నుంచి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్యకు బయలు దేరి కరసేవలో పాల్గొన్న సంఘ్ పరివార్ క్షేత్ర కార్యకర్తలను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రామ గుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంత్ గౌడ్ సంఘ్ పరివార్ క్షేత్ర కార్యకర్తలను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. బిజెపి లక్ష్మీనగర్ మండల అధ్యక్షుడు కోడూరి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కర సేవకులు ఇసంపల్లి వెంకన్న, గిరిధర్ లాల్ రాటి, విజయగిరి వెంకటేశ్వర్లు, నీలం తిరుపతి, వేముల చంద్రమౌళి, గోగుల రవీందర్ రెడ్డి, మడికొండ శ్రీనివాస్, కుంబాల రాజు, నీలం శ్రీనివాస్, నీలం రవి, చెల్పూరి సత్యనారాయణ, నీలం రాధక్క, కుక్కాడపు మురళీ, అనవేన సత్యనారాయణ, వెలగం లక్ష్మీనారాయణ, నరసింహస్వామి, బిజెపి జిల్లా నాయకులు ముస్కుల భాస్కర్ రెడ్డి, కోమల మహేష్, అపర్ణ, రాకేష్, అందె రాజకుమార్, మేరుగు శ్రీనివాస్, ఉషాలు, గంధం అజయ్, పెండ్యాల రఘు, జక్కన్న, బాలకృష్ణ, మ్యాదరవేన రాకేష్, మేకల ఆమని, ఆకాష్ సునానీ, బుంగ మహేష్ , కుర్మా అరుంధతి, గుంపుల వంశీ తదితరులున్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**మల్యాల బిజెపి అధ్యక్షుడు గాజుల మల్లేశం**

మల్యాల, ప్రభాతవార్త



వరికోతలు ప్రారంభం అయి ఇరవై రోజులు గడిచాయని రైతులు దాన్యాన్ని కేంద్రాలలో కుప్పలు తెప్పలుగా పోశారని అయినా ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిచక పోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం,అధికారులు వెంటనే స్పందించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని మల్యాల బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశం డిమాండ్ చేశారు. మంగళవారం మాట్లాడుతూ, మండలంలో సగానికి పైగా వరి కోతలు పూర్తి అయ్యాయని కానీ ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల మిల్లర్లు ఆసరాగా చేసుకొని రైతులు ఆరుగాలం పండించిన పంటను 1800 నుండి 2000 లోపు తక్కువధరకు కొనుగోలు చేసి రైతులను నిండా ముంచుతున్నారని అన్నారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు పాక్షికంగా దెబ్బ తిన్నాయని మల్లి అకాల వర్షాలు సంభవిస్తే ఆరబోసిన ధాన్యం కూడా తడిసె ప్రమాదముందని దానివల్ల రైతులు మరింత నష్టపోయె ప్రమాదం ఉందని వెంటనే కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

## ఎంపీ నిధులతో ఏర్పాటుచేసిన బోర్ వెల్ ప్రారంభం

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం బలవంతపురం , గొల్లపల్లి గ్రామాల్లో జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు నీటి సమస్య తొలగించేందుకుగానుకేంద్ర మంత్రి బండి సంజయ్ తన ఎంపీ నిధులు మంజూరు చేయడంతో ఏర్పాటు చేసిన బోరును మంగళవారం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగివేణు, మాజీ ఎంపిటిసి సంఘని రవిలు ప్రారంభించారు, మండలంలోని ముద్దుట్ల, తాటిపల్లి, బలంతాపూర్, గొల్లపల్లి గ్రామాల్లో బోర్వెల్ కోసం బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో ఎంపి కోటా నిధులు మంజూరు చేయాలని కోరడంతో కేంద్రమంత్రి బోర్వెల్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు, కార్యక్రమంలో మండల విద్యాధికారి జయసింహారావు, పంచాయతీ కార్యదర్శి కవిత, పల్సర్ హెడ్మాస్టర్ శ్యాంసుందర్, హరీష్ చంద్రశేఖర్ మల్లేశం రాజశేఖర్ పాల్గొన్నారు

## క్వింటాలుకు 500 మద్దతు ధర ఇవ్వాలి

చిట్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

క్వింటాల్ కు 500 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చ జాతీయ నాయకుడు గోలి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం స్థానిక దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనర్లను, బస్తాలను ఏర్పాటు చేసి కొనుగోలను వేగవంతం చేయాలని ఆయన కోరారు. అకాల వర్షం వల్ల నష్టపోయిన వ్యక్తికి ఎకరానికి 30000 రూపాయలు చేయాలని ఉన్నారు రాష్ట్రంలో కేంద్ర ప్రవేశపెట్టిన ఫసల్ బీమాను అమలు చేయాలని కోరారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిగుంట్ల సాయన్న, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మాలింగం యాదవ్, పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, మిర్యాల వెంకన్న, అంశాల అనిల్ కుమార్, జయారపు రామకృష్ణ, కందటి చంద్రారెడ్డి ఉదయ్ తదితరులు ఉన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో అవగాహన

డిండి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

డిండి మండల పరిధిలోని దాసరి నెమలి పూర్ కింది శేశాయికుంట



బొల్లనపల్లి పెద్ద తండా అగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం మొదటి 1000 రోజులు ప్రాముఖ్యత గురించి అంటే గర్భిణీ స్త్రీ గర్భం దాల్చినప్పటినుంచి బిడ్డ పుట్టిన 2 సంవత్సరాలు గర్భిణీ బాలింత ఎటువంటి పౌష్టిక ఆహారం తీసుకోవాలో సూపర్వైజర్ రమణ తెలిపారు సమతుల్య ఆహారం అంటే పాలు పండ్లు ఆకుకూరలు కూరగాయలు మాంసాహారం చిరుధాన్యాలు పప్పు ధాన్యాలు బెల్లం తో కూడిన ఆహారం తీసుకోవాలి బాలింత బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి ముర్రుపాలు వ్యాధి నిరోధక టీకా తో సమానం బాలింత బిడ్డకి 6 నెలల వరకు తల్లి పాలు పట్టించాలి7 నెలల తర్వాత తల్లి పాల తో పాటు బిడ్డకి అదనపు ఆహారం అందజేయాలి కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు శోభ పద్మ భారతి భాగ్య వాలి అయాలు సైద లక్ష్మి గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతల ఇంటింటి ప్రచారం

కట్టంగూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో మాజీ ప్రధాని అటల్బిహారి వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా గావ్ ఛలో అభియాన్ కార్యక్రమములో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలతో ముఖాముఖి చర్చించారు. ప్రధానమంత్రి మోడీ జీ చేస్తున్న పనులకు వారు మోడీ జీ గారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండలం బీజేపీ అధ్యక్షుడు నీలం నాగరాజు గౌడ్, జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు, బూత్ ప్రెసిడెంట్ సురిగె సైదులు, చెవిగోని శేఖర్, పబ్బు వినయ్, అంతటి రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాలియా బస్టాండ్ లో అగ్నిమాపక వారోత్సవాలు

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 15:



అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా హాలియా మున్సిపాలిటీలోని బస్టాండ్ లో మంగళ వారం అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదా లపై ప్రయాణి కులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బస్టాండ్ లో మాక్ డ్రిల్ నిర్వహించి అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అదే విధంగా అగ్నిప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో హాలియా అగ్నిమాపక కేంద్ర అధికారి ఎస్ వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, ఎల్ ఎఫ్ రమేష్, డిఓపి రామ్ రెడ్డి, ఎఫ్ఎం గోవిందయ్య, నాగరాజు, రాము, హెచ్ జి ఎఫ్ ఎం మంగయ్య, ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## పోషకాహారులపై పురుషుల భాగస్వామ్యం పై అవగాహన



మల్యాల, ప్రభాత వార్త

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలలో పోషణ పాక్షాడ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మల్యాల మండలం బలవంతపూర్ గ్రామంలో పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా సి డిపి ఓ వీరలక్ష్మి మాట్లాడుతూ, కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవడానికి పురుషుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమైనదనీ, కుటుంబంలో ప్రతి ఒక్కరూ పోషక లోపం లేకుండా ఉండడానికి గాను పోషక విలువ కలిగిన పదార్థాల వినియోగం ద్వారా లభించే ప్రయోజనాలను ఈ సందర్భంగా వివరించారు, కార్యక్రమంలో సూపర్వైజర్ పవిత్ర అంగన్వాడి టీచర్ నిర్మల, స్వప్న , జలజ తో పాటు ఏఎన్ఎం ఆశా వర్కర్ పాల్గొన్నారు

## అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దు

చొప్పదండి ప్రభాతవార్త



అహర్నిశలు శ్రమించే అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన దాన్యము ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తేనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు దళారులను నమ్మితే గిట్టుబాటు ధర అన్నదాతలకు ఇవ్వకుండా మోసం చేస్తారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తుందని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న ధాన్యాన్ని పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నారని దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా 500 బోనస్ రైతులకు ఇవ్వడం లేదని అన్నారు అన్నదాతలు పండించేందుకు శ్రద్ధ చూపాలని కోరారు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించిందని అన్నదాతలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే క్రయవిక్రయాలు జరపాలని కోరారు చొప్పదండి పట్టణంలోని మార్కెట్ యార్డులో రైతులకు అన్ని రకాల వసతులను ఏర్పాటు చేశామని రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతిగా ఉందని అన్నారు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నదాతలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు చివరి పంటకు నీరు కోసం మూడు రోజుల పాటు నీటిని విడుదల చేసిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందని అన్నారు రైతుల పక్షాన ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రీ పంపిణి

చింతపల్లి,15ఏప్రిల్,ప్రభాతవార్త:

చింతపల్లి మండలంలోని 34 ప్రభుత్వ పాఠశాలకు మద్యాహ్నా భోజన తయారీ కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన వంట సామాగ్రిని డీఈవో బొల్లారం భిక్షపతి ఆదేశాల మేరకు ఎంఈవో నీరుడు అంజయ్య చేతులమీదుగా మంగళవారం పాఠశాల సిబ్బందికి పంపిణి చేశారు. మద్యాహ్నా భోజన ఏజెన్సీ మహిళల కష్టాలు తీర్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ప్రతి ఏజెన్సీకి అత్యంత నాణ్యతతో కూడిన స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు అందించిందని తెలిపారు. వారివెంట దూపాటి రమేష్, బాలకృష్ణ రెడ్డి, బుచ్చిరాములు, షఫీవుద్దీన్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులకు ఘన సన్మానం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ వేములవాడ ఆధ్వర్యంలో సోమవారం రోజు సాయంత్రం అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994లో విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా వేములవాడ నియోజకవర్గ శాసన సభ్యులు గెలుపొందిన వెంటనే అంబేద్కర్ చౌరస్తాను సుందరీకరించి, అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని ఉత్సవ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గత 35 సంవత్సరాల క్రితమే వేములవాడ పట్టణంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కొరకు అలుపెరుగని పోరాటం చేసి నేటి సమాజానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని అందించడం కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని వేములవాడ పట్టణ నడి ఒడ్డున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులైన గాజుల పోశెట్టి, పెంట బాబు, ఆరెల్లి బాబు, పెంట రాజేశం, కుమ్మరి లక్ష్మీ మ్రరాజం, గుండా థామస్ లకు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ తరఫున చిలుక రమేష్, పెంట దుర్గాప్రసాద్, సంటి మహేష్, గుడిసె మనోజ్ కుమార్, మూలే కిషోర్, జింక శ్రీధర్, పర్లపెల్లి అంజి, జింక శ్రీకాంత్ లు ఘనంగా సన్మానించి రాజ్యాంగ పుస్తకాలను అందించారు. విగ్రహ ఏర్పాటు కమిటీలోని సభ్యులైన శ్రీ,శేలు ఎదురుగట్ల దేవయ్య, శ్రీ,శేలు గుడిసె కాంతయ్య, శ్రీ,శేలు చెర్ల ఆనంద్, శ్రీ,శేలు పెంట బాలయ్య, శ్రీ,శేలు ఆరెల్లి భూమయ్య, శ్రీ,శేలు పెంట దేవయ్యలను స్మరించుకొని వారికొరకు రెండు నిమిషాలు మోనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోరేపు శీను, ఎండి షరీఫ్, కుమ్మరి నరేష్, నేదురి శ్రీకాంత్, రాగుల రాంప్రసాద్, ఆవునూరి ప్రశాంత్, శ్రీహరి, రాము, మనోహర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# దళారులకు ధాన్యం విక్రయిస్తే మోసపోతారు

**-కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి**

**- ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య**

**- కనగర్తిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం**

కొనరావుపేట, ప్రభాతవార్త:

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయిస్తే మోసపోతారని ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య సూచించారు. కొనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయిస్తే ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం విక్రయిం చేందుకు వచ్చే రైతులకు అన్ని రకాల సౌకర్యాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి,



ఎఎంసి వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మాజీ సర్పంచ్ అనుపాటి బాపురెడ్డి, మాజీ ఎంపిటిసి లింగంపల్లి లక్ష్మి, ఉప సర్పంచ్ వంగపల్లి దేవరాజు, ట్రాక్టర్ యూనియన్ ప్రెసిడెంట్ రావులపల్లి మహిపాల్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగామంటి ఎల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# రైట్ కెనాల్ వద్ద రైతుల నిరసన

## - పనులు నిలిపివేయాలి, తమ భూములకు పరిహారం చెల్లించాలని డిమాండ్

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్ రైట్ కెనాల్ వద్ద మంగళవారం రైతులు నిరసన వ్యక్తం చేశారు. మల్కపేట రిజర్వాయర్ నుంచి ఊర చెరువులోకి కెనాల్ ద్వారా వాటర్‌ను విడుదల చేసేందుకు అధికారులు చేపడుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఊర చెరువును నింపడంతో చెరువులోని తమ పట్టా భూములు పూర్తిగా మునిగిపోయి జీవనాధారం లేకుండా పోతుందని, తమ భూములకు వెంటనే పరిహారం అందించాకే పనులు చేపట్టాలని రైతులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ధర్మారం అంగన్‌వాడీలో పోషణ పక్షం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా సిడిఎస్ సూపర్ వైజర్ కను కమ్మ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అతి తక్కువ బరువు ఉన్న పిల్లల గురించి తల్లులకు తెలియజేశారు పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ కనుకమ్మ, అంగన్‌వాడీ టీచర్లు జొన్నల అరుణ, నేరెళ్ల చంద్రకళ, వెలిశాల రమాదేవి, ఆయాలు, విఓ సంఘం సిఎ పొన్నం మంగ, సిసి రవి, మహిళా సంఘ అధ్యక్షురాలు, మహిళా సంఘం గ్రామ సభ్యులు, తల్లులు, పిల్లలున్నారు.

# పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

చందుర్తి,ఏప్రిల్15: ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సనుగుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్కూరి ముఖేష్ అన్నారు. మంగళవారం మండలంలోని సనుగుల ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యతోపాటు ఉచిత పుస్తకాలు,యూనిఫామ్, మధ్యాహ్న భోజనం అందుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరేపు శ్రీనివాస్, న్యాతరి నాగమణి, చింతల హరిష్మ అంగన్వాడీ ఉపాధ్యాయురాలు ఆయేషా పాల్గొన్నారు.

# మండల రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

చందుర్తి,ఏప్రిల్15: ప్రభాతవార్త:

చందుర్తి మండల రెడ్డి సంఘం నూతన కార్యవర్గన్ని మంగళవారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా బద్దం తిరుమల్ రెడ్డి,గౌరవ అధ్యక్షులుగా దూది శ్రీనివాస్ రెడ్డి,దారం బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎడమల ఆదిత్య రెడ్డి, కూతురు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పూడూరి ప్రశాంత్ రెడ్డి, కార్యదర్శిగా నాయిని బాపు రెడ్డి, ప్రధాన సలహాదారులుగా బాణాల మల్లారెడ్డి,అంచే శ్రీహరి రెడ్డి, ఏరెడ్డి వెంకట్ రెడ్డి, దారం హనుమంత రెడ్డి, కొత్త శ్రీనివాస్ రెడ్డిలు ఎన్నికయ్యారు, నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.






# అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను అగ్నిమాపక అధికారి అనిల్ తెలియజేశారు. ఫాంప్లెట్లు పంచి, అగ్ని ప్రమాద, నివారణ, నియంత్రణ చర్యల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఉపాధ్యాయులు మల్లేశం, రవీందర్, కోటేశ్వర్, సలాం, బాలకృష్ణ, హమీద్, శ్రీలత, స్వరూప అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై సనుగులలో కళా ప్రదర్శన

చందుర్తి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథ కాలపై చందుర్తి మండలం సనుగుల గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం ఆధ్వర్యంలో మంగళవారం కళాకారులు కళా ప్రదర్శన ఇచ్చారు. ఎండ తీవ్రత, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆట, పాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు, అలాగే గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు, పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల పై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచార, సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో. కళాకారులు గడ్డం దేవయ్య పూడూరు సంజీవ్ అంతర్పుల ఝాన్సీ లావణ్య కిన్నర శ్రీలత అనుముల శిరీష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ధి పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ధి పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈఓ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ధి పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.



# రేషన్ లో ప్లాస్టిక్ బియ్యం సరఫరా అనే ప్రచారం అవాస్తవం

## అదనపు కలెక్టర్ డి.వేణు

-అసత్య ప్రచారాలు చేసే వారిపై క్రిమినల్ కేసుల నమోదు

-సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారం పై పత్రిక ప్రకటన విడుదల చేసిన అదనపు కలెక్టర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రేషన్ షాపుల్లో పంపిణీ చేసే సన్న బియ్యం లో ప్లాస్టిక్ బిల్డింగ్ ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని అదనపు కలెక్టర్ డి.వేణు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి, సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. గోదావరిఖని లోని తిలక్ నగర్ లో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని ఫేస్ బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలలో కొన్ని వీడియోలు ప్రచారం చేశారని, దీని పై స్పందించి తిలక్ నగర్ ప్రాంతంలోని 4 రేషన్ షాపులను రామగుండం సివిల్ సప్లై ఇన్స్పెక్టర్, డిప్యూటీ తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ చేసి చెక్ చేయడం జరిగిందని, ఎక్కడ ఎటువంటి ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని ధ్రువీకరించామని అన్నారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో తప్పుడు వీడియోలను సామాజిక మాద్యాలలో ప్రచారం చేస్తున్నందుకు గాను సంబంధిత అకౌంట్ హోల్డర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు నమోదు చేశామని అన్నారు. జిల్లా పౌర సరఫరాల శాఖ ఫిర్యాదు మేరకు గోదావరిఖని 1 టౌన్ పోలీసులు సామాజిక మాధ్యమంలో తప్పు ప్రచారం చేసే వారిపై ఐటి యాక్ట్ సెక్షన్ 67 డి, బిఎన్ఎస్ సెక్షన్ 353(1)(బి), 352 ప్రా/ 3(5) కింద కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ జారీ చేశారని అన్నారు. సన్న బియ్యం పథకంపై ప్రజలలో ఆందోళన సృష్టించేలా తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుకు గడువు పొడగించాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఈ నెల 30 వరకు రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుకు గడువు పొడగించాలని ట్విట్టర్‌లో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్కను కోరినట్లు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు తీసుకు వచ్చిన రాజీవ్ యువ వికాస్ పథకం ఆన్‌లైన్ దరఖాస్తుల 14తో ముగిసిన నేపథ్యంలో మరోసారి పొడగిస్తున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుందని, కానీ తీరా దరఖాస్తు చేసుకుందామని సంబంధించిన వెబ్‌సైట్ ఓపెన్ చేయడంతో దరఖాస్తు గడువు 14వ తేదీతో ముగిసిందని, వెబ్‌సైట్ క్లోజ్ చేశామనే సమాచారంతో నిరుద్యోగుల్లో గందరగోళం ఏర్పడిరదన్నారు. రాష్ట్రంలోని అర్హులైన ఐదు లక్షల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, అయితే నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవడంలో పలు సమస్యలను గుర్తించిన ప్రభుత్వం తొలుత ఈనెల 14 వరకు గడువు పొడిగించినప్పటికీ చివరి మూడు రోజుల నుండి సర్వర్ ప్రాబ్లంతో అనేక మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి ఈ నెల 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో నిరుద్యోగులు సంతోషించారని, కానీ దరఖాస్తు చేసుకోవడానికి మీ సేవకి వెళ్లి ప్రయత్నించగా, సంబంధిత వెబ్‌సైట్‌లో మాత్రం దరఖాస్తు గడువు ముగిసిందని ఉండడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు. ఈ నెల 30 వరకు ప్రభుత్వం గడువు పొడగించాలని, ఎలాంటి టెక్నికల్ సమస్యలు లేకుండా చూడాలని, తహశీల్దార్ కార్యాలయాలలో సిబ్బంది, నిరద్యోగులను ఇబ్బందులు పెట్టకుండా చూడాలని డిమాండ్ చేశారు.

# స్వాతంత్ర సమరయోధుడు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి

**ప్రభాత వార్త ఎలిగేడు:**



ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు తానుపర్తి కాంతారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అభ్యుదయ భావాలు కలిగిన కాంతారావు విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు ఉద్యమంలో పాల్గొని రజాకాలకు వ్యతిరేకంగా పోరాటం చేశాడు అన్నారు 25 సంవత్సరాలు సుల్తాన్పూర్ సర్పంచిగా గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత కూడా ఆయనకే చెందిందన్నారు వీరి వెంట ఎలిగేడు మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్రావు బాలాజీ రావు సంజీవరావులతోపాటు మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# భూభారతిలో అప్పీలు వ్యవస్థ

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా14 ఏప్రిల్2025 న ప్రారంభించిన భూ భారతి చట్టంలో అప్పీలు వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షుడు,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ప్రజల సమాచారం కోసం తెలిపారు. తహశీల్దార్లు జారీ చేసే పాస్ పుస్తకాల్లో లేదా భూదార్ పై ప్రజాలకెవరికయిన అభ్యంత రాలుంటే రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీవో)కి అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టంలో సెక్షన్ 15,నిబంధన 14 ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించింది.ఆర్డీవో ఇచ్చిన తీర్పు పై అభ్యంతరాలుంటే జిల్లా కలెక్టర్ కు రెండో దశలో అప్పీలు చేసుకోవచ్చు.ఆర్డీవో చేసిన మ్యుటేషన్ల పై లేదా ఆర్డీవో చేసిన సాదాబైనామాల క్రమబద్ధీకరణపై ఎవరికయినా అభ్యంతరా లుంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకునేందుకు వీలుంది. కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరాలుంటే భూమి ట్రిబ్యునల్ లో అప్పీలు చేసుకోవచ్చు.ఇలా అప్పీలు చేసుకునేందుకు వ్యవస్థ ధరణి చట్టంలో అవకాశం లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.భాదితులు కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉండేది.ఈ ప్రధాన లోపాన్ని సవరిస్తూ భూ భారతి చట్టం లో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అప్పీలు వ్యవస్థ కు అవకాశం కల్పించినట్లు హరి ఆశోక్ కుమార్ వివరించారు.

# విద్యుత్ స్తంభాలు తొలగించాకే రోడ్డు విస్తరణ పనులు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**

స్థంబాలు తొలగించాకె రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని మానకొండూర్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ బత్తిని స్వామి మంగళవారం పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలు ఆటంకంగా ఉన్నాయన్నారు.అంతేకాకుండా రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం, నాన్యత లోపించ కూడదని అన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు, సెస్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు తొలగించాలని డిమాండ్ చేశారు.



# మంథని వార్త



# రూ.2లక్షల ఎల్ఓసి అందజేత

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన మహమ్మద్ చాంద్ పాషా అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆపరేషన్ కు ప్రభుత్వపరంగా సహాయం అందించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా 2లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయ్యింది. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు వ్యక్తిగత సహాయకుడు మహమ్మద్ చాంద్ పాషా కుటుంబ సభ్యులకు ఎల్ఓసిని అందజేశారు. అనారోగ్యంతో బాధ పడుతూనిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆపరేషన్ కోసం ప్రభుత్వపరంగా సిఎంఆర్ఎఫ్ ద్వారా 2లక్షల ఎల్ఓసి మంజూరు చేయించినందుకు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు చాంద్ పాషా, ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్సీలను సన్మానించిన జూలపల్లి బిజెపి నేతలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**



సుల్తానాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నుండి ఇటీవలే నూతనంగా ఎమ్మెల్సీలుగా గెలుపొందిన మల్క కొమురయ్య, చిన్నమైల్ అంజి రెడ్డిలను జూలపల్లి బిజెపి నాయకులు అమరగాని ప్రదీప్ గౌడ్,తీగల అశోక్ గౌడ్,కొమ్మ ఐలయ్య,పెద్దల్ల ఐలయ్య,దొడ్ల రాజి రెడ్డి, పెసరు రాజు, కళ్ళేపెల్లి అంజి తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానిం చడం జరిగింది.

# అమరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ

## ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ

**జగిత్యాలరూరల్ ప్రభాత వార్త:**

జగిత్యాల మండల రూరల్ జాబితాపూర్ గ్రామంలో మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని షెడ్యూల్ కులాల వర్గీకరణ జీవో ఆమోదం తెలిపిన సందర్భంగా గ్రామ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ అనంతరం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన అమరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని అన్నారు సుప్రీంకోర్టు తీర్పు కు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో అమల్లోకి తెచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటం నెరవేరింది అన్నారు యావత్ మాదిగ జాతిరుణపడి ఉంటుందన్నారు మాదిగ మాదిగ ఉప కులాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీలం లక్ష్మి ్మ నరసయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క గంగారం దీకొండ ప్రేమ్ నాథ్ నీలం గంగాధర్ నక్క లక్ష్ ్మణ్ కల్లపల్లి గంగారం తదితరులు పాల్గొన్నారు



# దుబాయిలో హత్యకు గురైన దమ్మన్నపేట యువకుడు

## పాకిస్తాన్ కు చెందిన యువకుడి చేతిలో హతం

**ధర్మపురి, ప్రభాతవార్త:**

ఉపాధి కోసం దుబాయి వెళ్లిన ఓ యువకుడు పాకిస్తాన్ కు చెందిన వ్యక్తి చేతిలో హతమైన సంఘటన గత ఐదు రోజుల క్రితం జరగగా మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి మండలం, దమ్మన్నపేట గ్రామానికి చెందిన స్వర్గం శ్రీనివాస్ (43) అనే యువకుడు ఉపాధి కోసం గత నాలుగేళ్ల క్రితం దుబాయ్ వెళ్ళాడు. దుబాయ్ లోని అల్కూస్ లోని ఓ బేకరీలో పని చేసుకుంటూ ఉపాధి పొందుతున్నడు. శుక్రవారం రోజు షాపులో పనిచేసే యువకులతో కలిసి ఓ వీధిలో నుండి వెళ్తుండగా పాకిస్తాన్ కు చెందిన ఓ యువకుడు కత్తితో వారిపై దాడి చేయగా శ్రీనివాస్ తీవ్రంగా గాయపడగా, చికిత్స కోసం కొందరు వ్యక్తులు ఆస్పత్రికి తరలిం చగా చికిత్స పొందుతూ మరణించాడు ఈ విషయాన్ని కంపెనీ నిర్వాహకులు బయటికి తెలవకుండా గోప్యంగా ఉంచి నట్టు సమాచారం. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉండగా, సంఘటన పట్ల దమ్మన్నపేట గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు.



# ధర్మపురి వార్త

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సీఐ వెంకటేశ్వర్లు**

**చందుర్తి, ఏప్రిల్15: ప్రభాతవార్త:**

దొంగతనాలు, సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మర్రిగడ్డ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వేసవి కాలంలో రాత్రి వేళల్లో జరిగే దొంగతనాల పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత గంజాయి, మద్యం వంటి చెడు వ్యసనాలకు బానిస కాకూడదన్నారు. మహిళలు, చిన్నారుల పై జరుగుతున్న అఘాత్యాలపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో ఏదైనా సమస్య వస్తే 100నెంబర్ కు కాల్ చేసి పోలీస్ ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సూచించారు, ఈ కార్యక్రమంలో ఎస్సై అంజయ్య, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గొల్లపల్లి అంగన్వాడి కేంద్రాలలో అన్నప్రాసన

**గొల్లపల్లి ప్రభాతవార్త :**



పోషణ పక్షంలో భాగంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్ జానకి ఆధ్వర్యంలో పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. తల్లులు, గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పై అవగాహన కల్పించారు పోషకాహారం తీసుకోవటం వల్ల తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ వర్కర్ సామల రాజేశం మాట్లాడుతూ అత్యవసర సమయంలో 1098 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చెయ్యాలని పిల్లల కోసం 24/7, 365 రోజులు సేవలు అందుబాటులో ఉంటాయని. పిల్లల సంరక్షణ మరియు రక్షణ కోసం సహాయం అందిస్తారని పిల్లలు లేదా వారి తల్లిదండ్రులు లేదా గృహిణులు ఎవరైనా ఆపదలో ఉన్న పిల్లలకు సహాయం కోసం కాల్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు చెన్నాడి హరిప్రియ, బోజనపు అనంతలక్ష్మి ,కనుకుట్ల ఉమారాణి, జనుప జమున, బొండ్ల పద్మ, నక్క విజయ ఆశా వర్కర్లు సుగుణ, అంజలి, సరిత ,ఆయాలు, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శ

**జగిత్యాల , బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలోని 7 వ వార్డులో ఓర్సు కర్ణాకర్ మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు. విషయం తెలుసుకున్న జీవన్ రెడ్డి మంగళవారం మృతుడి ఇంటికి వెళ్లి కరుణాకర్ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపి వారిని ఓదార్చారు. మాజీ మంత్రి వెంమహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి , మాజీ కౌన్సిలర్ రేణుక మొగిలి తదితర నాయకులున్నారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకుడు ముదుగంటి రవీందర్ రెడ్డి

**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:**



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త తాళ్ళ శ్రీనివాస్ పెద్దనాన్న కొడుకు తాళ్ళ తిరుపతి ఇటివల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబం సభ్యులను పరమర్శించి ఆర్థిక సాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి వారి వెంట బిజెపి సీనియర్ నాయకులు లింగంపేట శ్రీనివాస్ చీటీ చంద్ర శేఖర్ రావు తాళ్ళ అంజన్న పరశురాం బాపు రాజన్న గంగయ్య తదితరులు ఉన్నారు.

# ఇజ్రాయిల్ లో డా.అంబేద్కర్ జయంతి వేడుకలు



**గొల్లపల్లి ప్రభాతవార్త :**

రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఇజ్రాయేల్‌లో ప్రవాస భారతీయులు ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంటరానితనాన్ని రూపు మాపి బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషిశారని ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇజ్రాయెల్ తెలంగాణా అసోసియేషన్ అధ్యక్షుడు సోమ రవి, ఉపాధ్యక్షులు రాకేష్, జగిత్యాల జిల్లా వాసులు మేడిచెల్మల రాజేష్, మేడిచెల్మల సతీష్, గణేష్, మరియు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాదు వాసులు అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ధర్నాలు రాస్తా రోకోలు చేస్తే ఉపేక్షించేది లేదు

## మంథని ఎస్ఐ డి. రమేష్

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



ధర్నాలురాస్తారోకోలు చేస్తే ఉపేక్షి ంచేది లేదని మంథని ఎస్ఐ డి రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మత విద్వేషాలు, ధర్నాలు రాస్తారోకోలు అనుమతి లేకుండా ఎవరైనా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ముందస్తు అనుమ తులు లేకుండా ఎలాంటి ర్యాలీ నిర్వహించరాదన్నారు. డీజే లకు అనుమతి లేదని, డ్రోన్ కెమెరాలను ఎగరవేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా నిరసనలు, దిష్టిబొమ్మ ద్నగ్ధ చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని కోరారు.

# ఇండియన్ ఆర్మీలో నియామకాలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

అగ్నివీర్ దరఖాస్తు గడువు తేదీ 25.04.2025 వరకు పొడగించడం జరిగిందని ఔత్సాహిక అభ్యర్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా దరఖాస్తు చవసుకోవాలని జిల్లా ఉపాధికల్పన అధికారిణి శ్రీమతి. బి. సత్యమ్మ జగిత్యాల ఒక ప్రకటనలో తెలిపారు ఇండియన్ ఆర్మీలో వివిధ కేటగిరీల వారీగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ అగ్నివీర్ టెక్నికల్ అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్ అగ్నివీర్ ట్రేడ్స్మెన్ కు 10వ తరగతి పాస్ మరియు అగ్నివీర్ ట్రేడ్స్ మెన్ 8వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని అభ్యర్థులు వారి అర్హత ఆధారంగా ఏవైనా రెండు కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు అదేవిదంగా ఐటిఐ డిప్లమో ఎన్ సిసి అర్హత పొందిన అభ్యర్థులకు బోనస్ మార్కులు ఉంటాయని 13 భాషలలో కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఆన్లైన్ విధానంలో చేపట్టడం జరుగుతుందని అభ్యర్థులు సంబంధిత వెబ్ సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. జాయిన్ ఇండియా ఆర్మీ. నిక్ ద్వారా ఏప్రిల్ 25.04.2025 వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు తదుపరి అభ్యర్థులు జూన్ 2025 మాసంలో సంబంధిత సైట్ నుండి అడ్మిట్ కార్డు పొందవచ్చునని అప్డేట్స్ కొరకు వెబ్సైట్ అభ్యర్థులు వారి ఈమెయిల్ ఐడి ని పరిశీలించుకోవాలని పేర్కొన్నారు మెరిట్ ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుందని సలహాలు సూచనలకై సికింద్రాబాద్ లోని రిక్రూటింగ్ కార్యాలయం ఫోన్ నెంబరు 04027740205లో సంప్రదించవచ్చ పేర్కొన్నారు

# వేసవిలో దాహార్తిని తీర్చడానికే చలివేంద్రం

**మరిపెడ, ఏప్రిల్15, ప్రభాతవార్త:**

వేసవికాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జన వికాస సంస్థ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు. మంగళవారం మండలంలోని గుండెపూడి గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన గుండగాని వెంకన్న కుమార్తె పూజిత జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ ప్రయాణికులు, ప్రజలు, బాటసారుల దాహం తీర్చేందుకు చల్లని త్రాగునీరు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడమైందన్నారు. జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవిలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జనవికాస సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహ కోఆర్డినేటర్ జుజ్జూరి వాణి, దొనికెన ఉపేంద్ర, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలి

-భూ భారతి అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి
-భూ భారతి చట్టం అమలుపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకుని వచ్చిన భూ భారతి ఆర్వోఆర్ చట్టం పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్య ప్రసాద్ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ బి. ఎస్ లత తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సిఎం ప్రజావాణి దరఖాస్తులను ఇంకా నుంచి ప్రతివారం ప్రూటినీ చేయ డం జరుగుతుందని, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి చట్టం పై తహసీల్దారులు రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భూ భారతి చట్టం యొక్క గెజిట్, రూల్స్ ను రెవెన్యూ శాఖ లో ప్రతి అధికారి తెలుసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. భూ పరిధి చట్టం ప్రకారం ఇకపై రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అవుతుందని అన్నారు. వాటికి సంబంధించిన షెడ్యూలు, వెన్యూ లను తయారు చేసుకోవాలని అన్నారు .ప్రతి రోజు కనీసం 2 అవగాహన కార్యక్రమాలు జరగాలని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో ఈ అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు , ఇతర ప్రజలు ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. భూ భారతి చట్టం ముందస్తుగా రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించి, అక్కడ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించి జూన్ నెలలో పట్టాలు పంపిణీ చేసి రాష్ట్రవ్యాప్తంగా అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మన జగిత్యాల జిల్లాలో భూ భారతి చట్టం అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని, ప్రజల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం మన వద్ద పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వ భూముల ఫెన్సింగ్, మార్కింగ్ ప్రక్రియను తహసిల్దార్ లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు,తహసిల్దార్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**దూరవిద్య ద్వారా ఉపాధి అవకాశాలు**
**కలెక్టర్ పమేలా సత్పతి**





కరీంనగర్,ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న వారంతా శ్రద్ధతో చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షి ంచారు. ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్, పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులతో మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సన్నద్ధత సమావేశం నిర్వహిం చారు.ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఏ చిన్న ఉద్యోగానికైనా, ఉపాధి అవకాశాలకైనా విద్యా ర్హతలు ముఖ్యమని అన్నారు. అందుకే జిల్లా యంత్రాంగం తరఫున గత తొమ్మిది సంవత్స రాలుగా 10వ తరగతిలో ఫెయిల్ అయిన పలువురు విద్యార్థులను గుర్తించి గత ఏడాది పదవ తరగతి పరీక్ష రాయించిన విషయాన్ని గుర్తు చేశారు. వీరిలో 90 శాతం మంది ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువుల్లో చేరారన్నారు. అనారోగ్యం, వివాహం, కుటుంబ పరిస్థితులు వంటి వివిధ కారణాల చేత చాలామంది పాఠశాల విద్యను మధ్యలోనే ఆపేసిన వాళ్ళు ఉన్నారని, వారంతా ఓపెన్ స్కూల్లో చేరాలని సూచించారు. ఓపెన్ స్కూల్ విద్యార్హత రెగ్యులర్ అర్హతకు సమానమేనని అన్నారు. దూర విద్య ద్వారా ఉన్నత విద్య అభ్యసించి అనేకమంది ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారని తెలిపారు. ఈనెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదో తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఫీజు చెల్లించిన విద్యార్థులంతా తప్పక హాజరై పరీక్ష రాయాలని సూచించారు. పాస్ అయిన తర్వాత దూరవిద్యలో డిగ్రీలో చేరాలని సూచించారు. ఓపెన్ స్కూల్ తరగతులు గ్రంథాలయాల్లో నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని విద్యాధి కారులను ఆదేశించారు. జిల్లా విద్యాధి కారి జనార్దన్‌రావు మాట్లాడుతూ పదవ తరగతికి 421 మంది, ఇంటర్ కి 881 మంది ఓపెన్ స్కూల్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. చదువు మధ్యలో ఆపిన వాళ్ళు రానున్న విద్యా సంవత్సరంలో ఓపెన్ స్కూల్ లో చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్వా లిటీ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**
సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ధాన్యం కొనుగోలు పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతిపాదించిన 240 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 119 ఐకేపి, 21 పాక్స్, 7 మెప్మా, 1 డి .సి.ఎం.ఎస్. మొత్తం 148 కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రెండు రోజుల వ్యవధిలో మిగిలిన 92 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకుని వచ్చే ధాన్యం తేమ శాతం , ఇతర ప్రమాణాలను చెక్ చేసి ఎఫ్.ఏ.క్యు ఉన్న ధాన్యం మద్దతు ధర పై కొనుగోలు చేసి ఓ.పి.ఎం.ఎస్.లో ఎంట్రీ చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్రక్ షీట్స్ ప్రకారం సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడైనా రైస్ మిల్లర్లు ధాన్యం దించుకొని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాము లకు తరలించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఉన్న ఖాళీ గోదాము లను సమీపంలో గల కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి మండలం సమీపంలో గల గోదాములను ధాన్యం భద్ర పరిచేందుకు ఫైర్ పద్ధతిలో తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో అదనం కలెక్టర్ కీమ్యా నాయక్, డిఆర్డిఓ శేషాద్రి, డిఏఓ అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు

# యువ వికాసం యూనిట్ల గ్రౌండింగ్‌కు బ్యాంకర్లు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**
సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం క్రింద నిరుద్యోగ యువతీ యువకులతో వివిధ వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు బ్యాంకర్లు పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ , రాజీవ్ యువ వికాసం పై మండల ప్రత్యేక అధికా రులు, ఎంపిడిఓలు , బ్యాంకర్లతో వీసి ద్వారా సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో బ్యాంక్ బ్రాంచీల వారిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ యూనిట్ల లక్ష్యాలను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 50 వేల రూపాయల వరకు 100 శాతం సబ్సిడీ, లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీ, 2 లక్షల వరకు 80 శాతం సబ్సిడీ, 4 లక్షల వరకు 70 శాతం సబ్సిడీ తో యూనిట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 14 వరకు వచ్చిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను మండలాల వారిగా, మున్సిపాలిటీలలో ప్రత్యేక బృందాలను బ్యాంకర్లతో కలిసి ఏర్పాటు చేసి స్క్రూటినీ చేయాలని , అర్హుల జాబితాను ఎంపిక చేసి జిల్లాకు పంపాలని అన్నారు.జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు ఆమోదంతో తుది జాబితా రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 29 వరకు మండలం స్థాయిలో విచారణ పూర్తి చేసి లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. 50 వేల రూపాయల వరకు యూనిట్ ఉండే లబ్ధిదారులకు 100!! సబ్సిడీ తో ఎటువంటి బ్యాంకులు లేకుండా యూనిట్ గ్రౌండ్ చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం సంబంధించి అందించిన సర్టిఫికెట్లు సరిగా ఉన్నాయో లేవో తహసిల్దార్ పరిశీలించాలని, అభ్యర్థి దరఖాస్తు చేసుకున్న యూనిట్, లాభసాటిగా నడిపెందుకు గల అవకాశాలు వంటి అంశాలను ఎంపిడిఓ పరిశీలించాలని అన్నారు. నిరుద్యోగ యువత యువకులు ఆత్మగౌరవంతో జీవించేలా ఈ పథకాన్ని రూపొందించామని అన్నారు. బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు యువకులకు అవసరమైన గైడెన్స్ అందించాలని కలెక్టర్ తెలిపారు. మనకు అందుబాటులో ఉన్న 15 రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండలాల వారిగా బ్యాంకారులకు కేటాయించిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యూనిట్ లక్ష్యాల వివరాలను తెలియజేస్తూ, వాటి సాధనకు అనుసరించాల్సి న పద్ధతుల పై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**-ఎమ్మెల్యే సంజయ్**
ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఆరుగాలం శ్రమపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మంగళవారం ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలన్నారు.. దళారులను విక్రయించి మోసాలకు గురికావద్దని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆయనతోపాటు వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, నేమూరి సత్యనారాయణ, జాజాల జగన్ రావు, పూటూరి ప్రదీప్, కంఠం రమేష్, బద్దం గోపి, దశరథ్ రెడ్డి, పుప్పాల నర్సయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

